# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారం, ఫిబ్రవరి 14, 2012

పదహారవ సమావేశము, సంపుటము I, నంబరు. 1

ఖరనామ సం. మాఘ బ. 7

**TUESDAY, THE 14TH FEBRUARY, 2012**

**SIXTEENTH SESSION, VOLUME I, NO.1**

**25TH MAGH, 1933 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ ఎమ్. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్‌కుమార్

శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామనరసింహం

**మార్షల్** ః శ్రీ సి.హెచ్.వి. శెట్టి

**చీఫ్ రిపోర్టర్** ః శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## మంగళవారం, ఫిబ్రవరి 14, 2012

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

1. ప్యానల్ అధ్యక్షుల జాబితా ప్రకటన.
2. ప్రశ్నోత్తరాలు.
3. జూనియర్ డాక్టర్ల డిమాండ్లపై చర్చ.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, ఫిబ్రవరి 14వ తేది, మంగళ వారం**

**పదహారవ సమావేశపు రెండవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR.CHAIRMAN: Good morning to all. Now, Question Hour. Let us take up first Question. Minister for Civil Supplies..

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, మేము ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది.

MR.CHAIRMAN: All the Adjournment Motions have been disallowed. Please, come under a different Rule.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థలు ) ః సార్, ఎడ్జోర్న్‌మెంటుమోషన్‌ను ఎందుకు ఎలౌ చేయాలో మేము కొంచెం తమరికి సబ్‌మిట్ చేసుకుంటాం . ఈ మధ్య ఎసిబి వాళ్లు లిక్కర్ సిండికేట్స్ మీద రెయిడ్స్ చేసినపుడు అనేక రకాలైన మెటీరియల్‌ను సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన ఆ మెటీరియల్‌ను ఆధారంగా చేసుకుని కొన్ని జిల్లాలలో కొన్ని కోర్టులకు రిమాండ్ రిపోర్టులను సబ్‌మిట్ చేయడం జరిగింది. ఆ విధంగా చేసిన తర్వాత కొంత మంది కల్‌ప్రిట్స్‌ను అరెస్ట్ చేయడం జరిగింది. కొంత మంది ఎక్సైజ్ అధికారులను కూడా అరెస్ట్ చేయడం జరిగింది. అదే విధంగా కొంత మంది రాజకీయ నాయకుల పేర్లను కూడా అందులో ఉటంకించడం జరిగింది. ముఖ్యంగా ఎసిబి వాళ్లు ఎవరినైతే నేరస్తులుగా గుర్తించారో ...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (గుంటూరు వెస్ట్) ః సార్, గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు మీకు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. మీరు దాన్ని డిస్‌లౌ చేశారు. మీరు తిరస్కరించిన తర్వాత కూడా వారు మాట్లాడుతుంటే ఆ సబ్జెక్టు రికార్డులోకి వెళుతోంది. సరైన ఫార్మ్‌లో వస్తే దాన్ని ఎలౌ చేస్తామని మీరు చెప్పారు. వారు ఏ ఫార్మ్‌లో వస్తారో రమ్మనండి. ప్రాపర్ ఫార్మ్‌లో వస్తే, మీరు ఎలౌ చేసిన తర్వాత ఈ హౌస్‌లో దానిపై డిస్కకస్ చేయడానికి, ఆన్సర్ చేయడానికి మాకు వీలుంటుంది. అలా గాకుండా ఇప్పుడు సబ్జెక్టు ఒకవైపు నుండే రికార్డులోకి వెళుతోంది. దయచేసి మీరే ఆలోచన చేయాలని కోరుతున్నాను. మాకెటువంటి అభ్యంతరం లేదు, ప్రాపర్ ఫార్మ్‌లో రమ్మనండి. మీరు దాన్ని ఎలౌ చేసిన

తర్వాత తప్పకుండా ఈ హౌజ్‌లో చర్చిద్దాము. గవర్నమెంటు వైపు నుంచి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం .

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఏదైన ఒక అంశం అత్యధిక ప్రాధాన్యత కలిగి ఉన్నపుడే ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను మేము ఇస్తాం . ఇటీవల రాష్ట్రాన్ని కుదిపేసిన సమస్య కాబట్టి, ఈ సందర్భంగా వచ్చిన మొదటి రోజు సమావేశం కాబట్టి దీన్ని చర్చించవలసిన అవసరం వుందనే అభిప్రాయంతో తమరికి మేము ఎడ్జర్న్‌మెంటు మోషన్ ఇవ్వడం జరిగింది. తమరు దాన్ని డిస్‌లౌ చేసినప్పటికీ కూడా, దాన్ని ఎందుకు డిస్‌లౌ చేయకూడదో, దాన్ని ఎందుకు అనుమతించాలో చెప్పుకునే రైట్ మెంబర్స్‌కు ఉంది. తమ అనుమతితో ఆ రైటును ఉపయోగించుకుని, దాని మీద మా వెర్షన్ విన్న తర్వాత మీరు తీసుకున్న నిర్ణయానికే కట్టుబడి ఉంటారా లేక ఈ సభను వాయిదా వేసి చర్చకు చేపడుతారా అన్నది మీ నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే మాత్రం .. సార్, మంత్రిగారు ఆందోళన పడుతున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః సార్, ఈ లిక్కర్ బిజినెస్ విషయంలో మేమేమీ ఆందోళన పడడం లేదు. హౌస్ సజావుగా జరగాలే తప్ప మేము చర్చించడానికి వెనక్కిబోము. ఏ సబ్జెక్టయినా సరే మీరు ఎలౌ చేసిన తర్వాత వారిని మాట్లాడమనండి, అప్పుడు అసలేమి జరిగిందో చెప్పడానికి గవర్నమెంటుకు అవకాశం ఉంటుంది. అంతే గానీ అదేదో మీరు(తెలుగుదేశం) తీసి పట్టుకున్నట్లు, మీరు చేసినట్లు, గవర్నమెంట్ ఏదో తప్పు చేసినట్లుగా మాట్లాడుతున్నారు. ఈ గవర్నమెంటులోనే ఎంక్వైరీ చేయించాం . అవన్నీ కూడా మేమే చెప్పాం, అదేదో మీరు చేసిందో, ఎవరో చేసిందో కాదు. ఏమి జరిగిందో చెప్పడానికి మాకు అవకాశం రావాలి. అందుకని నేను ఏమంటున్నానంటే let them come in a proper form. సార్, మీరు ఎలౌ చేస్తే ఖచ్చితంగా దాన్ని ఈ హౌజ్‌లో డిస్కకస్ చేద్దాం . ప్రభుత్వం వైపు నుంచి ఆన్సర్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం . అయితే సబ్జెక్టు ఒక వైపు నుండే రికార్డులోకి పోతే అది కరెక్ట్ కాదు. ఒకసారి మీరు సభలో ఎడ్జర్న్‌మెంటు మోషన్‌ను తిరస్కరించామని చెప్పిన తర్వాత దాన్ని మళ్లీ సభలో ప్రస్తావించే ఆనవాయితీ ఉందని మాత్రం నేను అనుకోవడం లేదు. మరి దాని మీద మీ ఇష్టం .

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, శాసన సభలో నేను కూడా నాలుగు పర్యాయాలు సభ్యునిగా పని చేశాను. ఈ ఆనవాయితీ అక్కడ కూడా ఉంది. డిస్‌లౌ చేసిన తర్వాత కూడా ..

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః లేదు, లేదు .

శ్రీ దాడి వీరభద్రరావుః  మీరు రికార్డుల్లో  చూడండి.  నేను అక్కడ సభ్యున్ని కాదు కాబట్టి ఈరోజు మీరక్కడ చేస్తున్నారో లేదో నాకు ఐడియా లేదు.  ఎడ్జర్న్‌మెంటు మోషన్‌ను డిస్‌లౌ చేసిన తర్వాత కూడా  ఎందుకు దాన్ని డిస్‌లౌ చేయకూడదో, ఎందుకు దాన్ని అనుమతించాలో చెప్పుకునేటటువంటి ఆనవాయితీ చట్టసభలలో వుంది.  కాబట్టి ఆ రైటును ఇప్పుడు ఉపయోగించుకోవడం జరుగుతోంది. Government is fully aware of ACB raids.  మంత్రిగారు మాట్లాడుతూ – మేమే చేయించామని చెబుతున్నారు, చాలా సంతోషం . సమాధానం చెప్పడానికి ప్రిపరేషన్ అవసరం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః మా ప్రభుత్వంలోనే జరిగిందని చెబుతున్నాం సార్.  అంతే తప్ప మేమే చేయించామని చెప్పడం కాదు.  మా ప్రభుత్వంలోనే జరిగిన పరిస్థితి.  మా కంట్రోల్‌లో ఉండే ప్రభుత్వంలో జరిగిన పరిస్థితి వుందని చెప్పామే తప్ప మీరు రెయిజ్ చేసిన పరిస్థితి లేదు.  ఎవరో చెప్పినటువంటి పరిస్థితి కాదు.  మా ప్రభుత్వ హయాంలోనే రెయిడ్స్ జరిగిన పరిస్థితి అని చెప్పాం . అందుకుని వాటన్నింటికీ సమాధానం చెప్పుకునే అవకాశం మాకు కల్పించాలి.  మీరు డిస్‌లౌ చేసిన తర్వాత సబ్జెక్టు ఒకేవైపునుండి కార్డులోకి వెళుతోంది, అది కరెక్టు కాదు.  మీరు ఎలౌ చేసిన తర్వాత వాళ్లు ఏమి మాట్లాడతారో మాట్లాడమనండి, ఖచ్చితంగా ప్రభుత్వం వైపు నుంచి సమాధానం చెబుతాం . మేము భయపడే పరిస్థితే లేదు.  వెనక్కిబోయే పరిస్థితి అంతకన్నా లేదు.  ఖచ్చితంగా ప్రభుత్వం నుంచి సమాధానం చెబుతాం .

MR. CHAIRMAN:  Veerabadhra Rao garu, you have impressed the House and the Government agreed for discussion.  Importance is focused on the subject/issue.  I will take-up the issue whenever you want.

శ్రీ దాడి వీరభద్రరావుః  సార్, మంత్రిగారు మాట్లాడుతూ మేము రెడీ గా ఉన్నామని చెప్పారు. మంత్రిగారు ఆవిధంగా చెప్పారు కాబట్టి ఈ సభను వాయిదా వేసి ఇప్పుడే దానిపై చర్చను చేపడితే బాగుంటుందని సూచిస్తున్నాను.  ఎందుకంటే వారికి సబ్జెక్టు పూర్తిగా తెలుసు కాబట్టి, రెడీగా వున్నామని వారు ఇప్పుడే చెప్పారు కాబట్టి సభను వాయిదా వేసి చర్చను చేపట్టండి.  ఎక్సైజ్ శాఖా మంత్రి గారి మీద కూడా రిమాండ్ రిపోర్టులో రాయడం జరిగింది.  తప్పకుండా  గా దీన్ని చర్చించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ వట్టి వసంతకుమార్  (ఉంగుటూరు) ః సార్, ఎక్సైజ్ మినిస్టర్ గారి పేరు రిమాండ్ రిపోర్టులో లేనే లేదు.  He is misleading the House and public.  Let them come in a proper form.  Then we will discuss the contents.

ఉ.10.10

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని ): అధ్యక్షా, వీరభద్రరావు గారు సీనియర్ సభ్యులు. వారు శాసన సభ్యులుగా కూడా కొన్ని సంవత్సరాలు ఉన్నారు, మంత్రిగా కూడా పని చేశారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో పాల్గొనే అవకాశం వస్తుంది కాబట్టి అప్పుడు మాట్లాడమనండి. లేదా డిఫరెంట్ ఫార్మ్స్‌లో రమ్మనండి. మంత్రివర్యులు లక్ష్మీనారాయణ గారు చెప్పినట్లు, డిఫరెంట్ ఫార్మ్స్ వచ్చినప్పుడు, వాళ్లు అడిగే ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం తరపున జవాబు చెప్పడం జరుగుతుంది. వారు రికార్డులోకి వెళ్లి సహచర మంత్రుల పేర్లు తీసుకురావడమనేది సమంజసం కాదు. సభ హుందాతనాన్ని కాపాడాలని కోరుతున్నాను. నోటీసు ఇవ్వకుండా, రికార్డుల్లోకి వెళ్లినప్పుడు ప్రభుత్వం జవాబు చెప్పాల్సిన అవసరం ఉందనే విషయం వారికి కూడా తెలుసు. సమయం కేటాయించండి. మీరు కేటాయించిన సమయంలో ప్రభుత్వం కూడా సమాధానం చెబుతుంది. ప్రత్యేకించి వారు పేరు చెప్పారు కనుక రికార్డులో ఉన్న ఈ అంశాన్ని తొలగించమని కోరుతున్నాను. ఎందుకంటే, గౌరవ సభ్యులు నోటీసు ఇవ్వకుండా ప్రత్యేకించి ఒక మంత్రి గారి పేరు ప్రస్తావించడమనేది సరైన పద్ధతి కాదు. అది గౌరవ సభ్యులకు కూడా తెలుసు. దయచేసి దానిని, రికార్డు నుండి తొలగించాలనీ, ఇప్పటి వరకు జరుగుతున్న ఈ డిస్కషన్‌ను ఆపుచేసి, ధన్యవాద తీర్మానంలో మాట్లాడే అవకాశం వస్తుంది కాబట్టి అప్పుడు మాట్లాడవచ్చు లేదా షార్ట్ నోట్ క్వశ్చన్‌లో కూడా తీసుకోవచ్చు. రూల్సు ప్రకారం వివిధ రూపాలలో వారు అడగాలనుకున్న ప్రశ్నలను అడగవచ్చు. వాటిపై జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది కాబట్టి తప్పకుండా ప్రభుత్వం జవాబు చెబుతుంది.

MR. CHAIRMAN: Veerabhadra rao garu, there are two options for you. One is, because you are initiating the discussion from the Opposition on the Governor's address, you can mention this issue at that time. Or else, if you want a specific answer, you can come under Rule 70. Then I will take up the matter as early as possible. You chose any one of them.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు ఏదైనా ఫార్మ్‌లో రావచ్చు అని అంటున్నారు. వాయిదా తీర్మానం అనేది కూడా ఒక ఫార్మే అవుతుందని సబ్మిట్ చేస్తున్నాను. ఇప్పుడిచ్చిన వాయిదా తీర్మానం ఒక ఫార్మ్‌లో లేకపోవడం అనేది లేదు. రూల్సు ప్రకారం చూసినా, అడ్జర్న్మెంట్ మోషన్ మూవ్ చేయడం కూడా ఒక విధానమే అవుతుంది. విధానం ప్రకారమే వచ్చాం. రెండవది, మంత్రి గారు తాలుకు పేరు లేకపోయినా సభను తప్పుదోవ పట్టిస్తున్నాని వట్టి వసంత్ కుమార్ గారు అంటున్నారు.

శ్రీ వట్టి వసంత్ కుమార్ : అధ్యక్షా, మంత్రి గారి పేరు రిమాండ్ కేసు డైరీలో ఉందని గౌరవ సభ్యులు అంటున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, వసంత్ కుమార్ గారే సభను తప్పు దోవ పట్టిస్తున్నారని నా అభిప్రాయం. దీనిలో, రిమాండ్ కేసు డైరీని చూస్తే...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, మంత్రివర్యులు వట్టి వసంత్ కుమార్ గారు మాట్లాడింది రికార్డుల్లోకి పోలేదు. గౌరవ సభ్యులు మాట్లాడింది రికార్డుల్లోకి పోతుంది. ప్రాపర్ ఫార్మ్‌లో రావాలని, వారిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను తిరస్కరించారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చే హక్కు వాళ్లకుంది. వారిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను మీరు తిరస్కరించిన తరువాత క్వశ్చన్ చేయడమనేది, it is questioning the Chair. గౌరవ మంత్రి గారు చెప్పినట్లు, గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడినప్పుడు దానిలో మెన్షన్ చేయవచ్చు. లేదా ప్రాపర్ ఫార్మ్‌లో రమ్మనిమని రెండు ఆప్షన్లు ఇచ్చారు. ఆ రెండింటిలో ఒక దానిని ఎంపికచేసుకొని రమ్మనమనండి. అంతేతప్ప, దీనిమీద పెద్ద ప్రచారం చేసుకోవాలనే ఉద్దేశంతో సభా సమయాన్ని వృథా చేయడం బాగుండదు. మేము కూడా ఆన్సర్ చెబుతాము. ప్రాపర్ ఫార్మ్‌లో వచ్చినప్పుడు సమాధానం చెప్పడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. గవర్నర్ ప్రసంగంపై మాట్లాడినప్పుడైనా మాట్లాడవచ్చు లేదా ప్రాపర్ ఫార్మ్‌లో అయినా రమ్మనమనండి. ఆ విధంగా వస్తే, ఆన్సర్ చెప్పవలసిన బాధ్యత ఉంది కాబట్టి తప్పకుండా సమాధానం చెబుతాం తప్ప ఇప్పుడు సభా సమయాన్ని వృథా చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, దీనిలో నేను చైర్‌ను క్వశ్చన్ చేయడం లేదని సబ్మిట్ చేస్తున్నాను. చైర్‌కు సబ్మిట్ చేస్తున్నాను. ఎప్పుడు కూడా చైర్‌ను క్వశ్చన్ చేసే పరిస్థితి మా దగ్గర నుండి ఉండదు. చైర్‌కు సబ్‌మిట్ చేస్తున్నాం. దయచేసి సభను తప్పుదోవ పట్టించవద్దని మంత్రిగారిని కోరుతున్నాను. మేము ఇచ్చిన అడ్జర్నమెంట్ మోషన్ కన్సిడర్ చేయడానికి పునరాలోచించమని, కన్సిడర్ చేయమని, ఇచ్చిన అడ్జర్నమెంట్ మోషన్‌ను ఎందుకు అలో చేయాలో వివరంగా సబ్మిట్ చేస్తామని చెబుతున్నాం. దానిని చెప్పనివ్వకుండాలనే గౌరవ మంత్రివర్యులు మధ్యలో అడ్డు వస్తున్నారు. ఎక్సైజ్ మంత్రి వెంకట రమణ గారి తాలుకూ పేరు రిమాండ్ కేసు డైరీలో లేదని మంత్రి గారు చెబుతున్నారు. రిమాండ్ కేసు డైరీ పార్ట్-1 కాపీని తమకు అందజేస్తాను చూడవచ్చు. దీనిలో, Sri Mopidevi Venkata Ramana, Minister for Excise…

(Interruption from the Treasury Bench)

శ్రీ డి. శ్రీధర్ బాబు ః అధ్యక్షా,..

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఎక్సైజ్ మంత్రి గారు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

(ఎక్సైజ్ మంత్రి గారు రాజీనామా చేయలంటూ తెలుగుదేశం సభ్యులు సర్వశ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్, బి. వెంకటేశ్వర్లు, మల్లుల లక్ష్మీనారాయణ తదితరులు తమ తమ స్థానాలలో నిలబడి నినాదాలు చేయసాగారు)

Mr. Chairman: No mike to anyone.

(Interruption)

Mr. Chairman: Now the House is adjourned for 10 minutes.

(The House then adjourned at 10.16 a.m. for 10 minutes)

ఉ.11.10

(THE HOUSE REASSEMBLED AT 11.18 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

---interruptions---

MR. CHAIRMAN: (addressing the Members of Opposition parties, who stood their respective places) Please take your Seats…..

---interruptions---

MR. CHAIRMAN: Now there is an announcement

**ANNOUNCEMENT**

I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Vice-Chairmen for the Sixteenth Session:

1. Sri Mohammad Jani
2. Sri S. Jagadeeshwar Reddy
3. Sri B. Changal Rayudu
4. Sri Bodakunti Venkateswarlu

(ఈ దశలో సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు " తెలంగాణ విద్యార్థులు, ఉద్యమకారుల పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలి" అనే ప్లకార్డును ప్రదర్శించసాగారు. )

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, నారదాసు లక్ష్మణరావు, ఎమ్.వి.ఎస్. శర్మ తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి వాయిదా తీర్మానంపై చర్చించాలి అని పట్టుబట్టసాగారు. )

MR. CHAIRMAN: Now item No. I of the Agenda. All the Questions are deemed to have been answered.

LCQ No. 1 (6218)

SRI GUNDUMALA THIPPE SWAMY,
SRI KANDULA LAKSHMI DURGESH PRASAD,
SRI KANUKULA JANARDHAN REDDY, MLCs

Will the Minister for Civil Supplies, Food & Consumer Affairs, Legal Metrology & Legislative Affairs be pleased to state:

a) the number of ration cards issued in the State;

b) the district-wise statistical details of ration cards issued through Rachabanda-I, Rachabanda-II programme conducted recently;

c) the number of families benefited by the same; and

d) the measures to be taken to supply the ration commodities effectively to those card holders?

**ANSWER**

MINISTER FOR CIVIL SUPPLIES, FOOD & CONSUMER AFFAIRS, LEGAL METROLOGY & LEGISLATIVE AFFAIRS (SRI D. SRIDHAR BABU)

a) 1,96,41,131 + 29,61,454 (Coupons)

b) District-wise statistical details of ration cards/ coupons issued through Rachbanda-1 and Rachbanda-2 programme conducted recently

| Sl No | Name of the District | Rachabanda-1 | Rachabanda-1 | Total |
|---|---|---|---|---|
| 1 | Srikakulam | 23440 | 49693 | 73133 |
| 2 | Vizianagaram | 13638 | 65683 | 79321 |
| 3 | Visakhapatnam | 20752 | 160206 | 180958 |
| 4 | East Godavari | 41448 | 216009 | 257497 |
| 5 | West Godavari | 27993 | 116183 | 144176 |
| 6 | Krishna | 79677 | 107760 | 187437 |
| 7 | Guntur | 48910 | 164043 | 212953 |
| 8 | Prakasham | 27642 | 107922 | 135564 |
| 9 | Nellore | 24699 | 79238 | 103937 |
| 10 | Chittoor | 19753 | 63127 | 82880 |
| 11 | Kadapa | 12281 | 64819 | 77100 |
| 12 | Ananthapur | 12900 | 67307 | 80207 |
| 13 | Kurnool | 21813 | 178762 | 200575 |
| 14 | Mahaboobnagar | 12622 | 53245 | 65867 |
| 15 | Ranga reddy | 7847 | 240571 | 248418 |
| 15 | Hyderabad | 9383 | 85279 | 94662 |
| 17 | Medak | 17001 | 70425 | 87426 |
| 18 | Nizamabad | 12192 | 120143 | 132335 |
| 19 | Adilabad | 18164 | 29643 | 47807 |
| 20 | Karimnagar | 19796 | 90908 | 110704 |
| 21 | Warangal | 14678 | 123105 | 137783 |
| 22 | Khammam | 33451 | 90926 | 124377 |
| 23 | Nalgonda | 21844 | 74493 | 96337 |
| | **Total** | **541964** | **2419490** | **296454** |

c) 29,61,454

d) All measures were taken to include all the beneficiaries in to the Dynamic Key Register and the supply of Essential Commodities are being done as

per Dynamic Key Register through Public Distribution System at subsidized rates to all eligible Below Poverty Line card holders and temporary cards / coupon holders issued during Rachabanda-I and II programmes.

LCQ No. 2 (6175) S/SRI DADI VEERABHADRA RAO,
YELAMANCHILI VENKATA BABU
RAJENDRA PRASAD &
PATNAM NARENDER REDDY, MLCs

Will the Minister for Revenue be pleased to state:

a) Whether any proposals have been received from Districts for formation of New Revenue Divisions and establishment of new Tahasil Offices in the cities and municipalities;

b) If so, the details thereof?

**ANSWER**

MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION AND URBAN LAND CEILING (SRI N. RAGHUVEERA REDDY)

a) Yes Sir.

b) Proposals received for creation of (14) New Revenue Divisions and (51) New Urban Tahsil Offices are under examination.

LCQ No. 3 (5929) S/SRI KANDULA LAKSHMI DURGESH PRASAD
KANUKULA JANARDHAN REDDY AND
GUNDUMALA THIPPE SWAMY, MLCs

Will the Minister for Medical Education, Health and Family Welfare be pleased to state:

a) Whether it is a fact that large number of cases of mental disability and Goitre are reported among children in Girijan areas;

b) Whether it is also a fact that deficiency of iodine is the root cause of the said problem and

c) If so, the steps being taken in this regard?

**ANSWER**

MINISTER FOR MEDICAL EDUCATION (SRI KONDRU MURALI MOHAN)

a) No Sir.

b) No Sir.

c) Does not arise.

LCQ No. 5 (5952) SRI K.R. AMOS, MLC

Will the Minister for Health & Family Welfare, Hospital Services be pleased to state:

a) Whether it is a fact that the Central Council of Indian Medicine (CCIM) has not renewed permission of the Ayurveda Colleges in Hyderabad, Vijayawada and Warangal for not complying with the norms set by the CCIM and the State has stopped offering BAMS Courses;

b) Whether it is a fact that at these colleges are suffering due to lack of funds for teaching staff, establishing laboratories and inpatient beds; and

c) If so, the measures proposed to be taken in the matter?

**ANSWER**

MINISTER FOR MEDICAL EDUCATION (SRI KONDRU MURALI MOHAN)

a) Yes Sir.

b) No Sir.

c) The shortages pointed out, like filling up the vacant posts in all the cadres are being rectified and the required number of beds have since been provided in the Hospitals.

LCQ No. 6 (6067) SRI B. MOHAN REDDY, MLC

Will the Minister for Primary Education be pleased to state:

a) Whether it is a fact that orders were issued to the Common Examination Board not to collect Examination Fee for First to Eighth Classes in accordance with the Right to Education Act; and

b) If so, the budget provision made for conducting these examinations?

**ANSWER**

MINISTER FOR PRIMARY EDUCATION AND SARVA SIKSHA ABHIYAN
(SRI S. SAILAJANATH)

a) Yes Sir.

b) Orders were issued by the State Project Director, Rajiv Vidya Mission in Rc. No. 274/RVM/B2/2011, dt. 30.08.2011 to meet the expenditure from School Grant/ Teacher grant released under Sarva Shiksha Abhiyan

LCQ No. 7 (6160) SRI REDDIVARI REDDEPPA REDDY, MLC

Will the Minister for Agriculture be pleased to state:

a) Whether the Government is aware of the fact that groundnut farmers in Chittoor district suffered Crop losses in the last Kharif season as disease affected the crops;

b) If so, whether there is any proposal to supply disease resistant varieties of seeds to farmers during the ensuing Kharif season.

**ANSWER**

MINISTER FOR AGRICULTURE (SRI KANNA LAKSHMINARAYANA)

a) Yes Sir.

b) No Sir, at present there are no Viral disease resistant vrieties in groundnut crop. However, research is going on to evolve such varieties.

LCQ No. 8 (6000) S/SRI JALLI WILSON
P.J. CHANDRASEKHAR RAO, MLCs

Will the Minister for Law and Courts be pleased to state:

a) The details of scheme implemented for the Welfare of Lawyers in the State;
b) The amount allocated in the Budget for the said purpose; and
c) Whether there are any proposals to enhance the allocation?

**ANSWER**

MINISTER FOR LAW & COURTS (SRI ERASU PRATHAP REDDY)

a) No Sir, the Law Department have not implemented any specific schemes directly for the welfare of Lawyers in the State. But, the Government of Andhra Pradesh as one time measure have sanctioned an amount of Rs.1,65,00,000/- to the Bar Council of the State of Andhra Pradesh recently vide G.O. Rt. No. 972, Law, dated 03.06.2011 for development of Infrastructure and Library. As such, the Bar Council of Andhra Pradesh has purchased and sent computers to 227 Bar Associations in the State and got installed the software relating to the Judgments of Supreme Court and High Court from 1954 onwards.

   Government of Andhra Pradesh in Law Department issued orders to impart training to the young advocates belonging to Scheduled Castes, Scheduled Tribes and Backward Classes to facilitate improvement of their knowledge by attaching them to the Offices of the Public Prosecutors and Government Pleaders in the High Court of Andhra Pradesh as well as to the Law Officers in the Courts subordinate to the High Court on payment of a monthly stipend of Rs.3,000/- each which will be met from their budge concerned.

   The Government in Social Welfare Department issued orders for providing better facilities to Law Graduates belonging to Scheduled Caste, scheduled Tribes and Backward Classes, according to which, BCs will be paid Rs.500/- per month, SCs and STs will be paid rs.1,000- per month as stipend for a period of three years and an amount of rs.6,000/- to SCs and STs and Rs.3,000/- to BCs for purchase of books and furniture as one time grant in the first year.

b) No Sir, the Government in Law Department have not allocated budget for any schemes for the welfare of Lawyers in the State.

c) Does not arise.

LCQ No. 9 (5869) S/SRI MOHAMMAD JANI
KANDULA LAKSHMI DURGESH PRASAD &
KANUKULA JANARDHAN REDDY, MLCs

Will the Minister for Medical Education be pleased to state:

a) Whether there is any proposals to extent “Rajiv Aarogya Sree” scheme to cover other categories of people;

b) If so, the details of the modalities being formulated in this regard; and

c) The number of persons benefited by the said scheme along with the details of expenditure incurred so far?

**ANSWER**

MINISTER FOR MEDICAL EDUCATION (SRI KONDRU MURALI MOHAN)

a) Yes Sir. A proposal to cover orphans and destitutes in old age homes under Aarogyasri Scheme is under consideration of the Government.

b) Details of modalities are being worked out.

c) Around 5000 inmates of the Government running orphans and destitute homes are likely to be benefited. The Scheme is yet to be implemented and the details are being worked out.

LCQ No. 10 (6167) S/SRI VENKATA SATISH KUMAR REDDY
SINGA REDDY
BALASANI LAXMINARAYANA
ANGARA RAMA MOHAN, MLCs

Will the Minister for Agriculture be pleased to state:

c) The difference between Crop Insurance Scheme and Revised National Agricultural Insurance Scheme introduced recently;

d) Whether RNAIS is implemented in the State for all the crops?

e) Whether the Government paid the Insurance Premium on behalf of all the farmers and crops?

**ANSWER**

MINISTER FOR AGRICULTURE (SRI KANNA LAKSHMINARAYANA)

c) National Crop Insurance Scheme is not covered for prevented sowings and post harvest losses;

Modified National Agriculture Insurance Scheme is covered for prevented sowings and post harvest losses also.

d) No Sir.

e) No sir.

MR. CHAIRMAN: Now item No. II of the Agenda.

**PAPERS LAID**

1. A copy of the Andhra Pradesh Value added Tax (Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.3 of 2012), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Ordinance, 2012 (A.P. Ordinance No. 1 of 2012), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance 2012 (A.P. Ordinance No. 2 of 2012), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

MR. CHAIRMAN: Now item No. III of the Agenda.

**PAPERS PLACED**

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 13th February, 2012.

MR. CHAIRMAN: Now item No. IV of the Agenda.

**MOTION ON ADDRESS BY THE GOVERNOR**

SRI T. BHANU PRASADA RAO: Chairman Sir, I beg to move, the motion on address by the Governor thus -

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Sixteenth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 13-2-2012".

MR. CHAIRMAN: Motion moved.

శ్రీ టి. భాను ప్రసాదరావు ః అధ్యక్షా, గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ గారు నిన్న ఈ రాష్ట్ర ఎగువ సభ, దిగువ సభలను ఉద్దేశించి సుదీర్ఘమైన, స్పష్టమైన ప్రసంగం చేశారు. వారికి ఈ సభ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ రాష్ట్ర ఆర్థిక పురోగతి ఏ విధంగా......

(అంతరాయం)

MR. CHAIRMAN: (Addressing the Members of Opposition Parties), the motion has been moved by Sri Bhanu Prasada Rao garu…..Sarma Garu, please take your seat….

(సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు ' జై తెలంగాణా' అంటూ నినాదాలివ్వసాగారు.)

MR. CHAIRMAN: Please hear me…

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః మా వాయిదా తీర్మానాన్ని అనుమతించనందుకు నిరసనగా .....

(అంతరాయం)

MR. CHAIRMAN: Now there is another announcement

**ANNOUNCEMENT**

I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature upto 2.00 p.m. on 15th February, 2012.

శ్రీ దాడి వీరభద్రరావు ః వాయిదా తీర్మానంపై చర్చించేందుకు అవకాశమివ్వండి సార్.

ఉ.11.20

MR. CHAIRMAN: I will give time for adjournment motion, come under Rule 70, I will consider.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు ఎసిబి కేసులపై వాయిదా తీర్మానం కింద చర్చ జరగడానికి సమ్మతించారు. దయచేసి అనుమతించండి.

MR. CHAIRMAN: Tomorrow, I will allow you.

మిస్టర్ చైర్మన్ ః గవర్నర్‌గారి ప్రసంగంపై చర్చ జరిపే సమయంలో సభ్యులందరికీ మాట్లాడడానికి అవకాశమిస్తాను. ఆ సమయంలో మనం ఈ విషయాలన్నీ చర్చిద్దాము.

MR. CHAIRMAN: Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు సభలో లేవనెత్తిన ప్రతి అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున జవాబు చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వాటికి సంబంధించి స్పెసిఫిక్‌గా, నియమ నిబంధనల ప్రకారం సభలో మాట్లాడడానికి మీరు అనుమతించిన విషయాలపై మేము చర్చించాలని అనుకుంటున్నాము. జూనియర్ డాక్టర్ల విషయంలో చర్చ జరపవలసిన బాధ్యత మనపై ఉంది. మీఅందరికీ కూడా తెలుసు. మీరంతా సీనియర్ సభ్యులు. గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం గురించి చర్చ చేయవలసిన బాధ్యత కూడా మనందరిపైనా ఉంది. మీరు లేవలెత్తిన ప్రతి అంశంపై ఈ రాష్ట్ర ప్రభుత్వం తరపున తప్పకుండా సమాధానం ఇచ్చే అవకాశం కూడా మాకు కావాలి. సభను సజావుగా నడపడానికి సహకరించమని ప్రతిపక్షసభ్యులందరినీ నేను కోరుతున్నాను.

(శ్రీ నారదాసు లక్ష్మణరావు జూనియర్ డాక్టర్ల సమ్మెపై సభలో మాట్లాడడానికి అవకాశం యివ్వనందుకు నిరసనగా సభనుండి వాక్‌ట్ చేస్తున్నాను)
(శ్రీ నారదాసు లక్ష్మణరావు సభనుండి వాక్‌ట్ చేశారు)

శ్రీ కొండ్రు మురళి మోహన్ (రాజాం) : అధ్యక్షా, గత మూడు రోజులుగా ప్రతిరోజూ రాత్రి 11 గంటల వరకూ జూనియర్ డాక్టర్ల సంఘాలతో వారి సమస్యల పరిష్కారానికై మేము చర్చించడం జరుగుతుంది. జూనియర్ డాక్టర్ల సమస్యల పరిష్కారానికై వారితో ప్రత్యక్షంగా చర్చించడానికి ముగ్గురు మంత్రులతో కూడిన ఒక కేబినెట్ సబ్ కమిటీని నియమించడం జరిగింది. వారిలో డా. జె.గీతారెడ్డి, శ్రీ ఆనం రామనారాయణరెడ్డి మరియు డా. శ్రీ ఎస్. శైలజానాథ్ ఉన్నారు. జూనియర్ డాక్టర్ల సమస్యల పరిష్కారానికై రెండు రోజుల క్రితం ఈ కేబినెట్ కమిటీ సభ్యులతోపాటు అధికారులందరితో ఒక

సమావేశాన్ని ఏర్పాటు చేసి 6 గంటలపాటు చర్చించడం జరిగింది. వారు 13 అంశాలలో స్పష్టత కావాలని అడుగుతున్నారు. ఆ 13 అంశాల్లో 11 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం జరిగింది. మిగిలిన రెండు అంశాలు వారికి రావలసిన స్టైఫండ్‌కు సంబంధించినవి. మౌలిక సదుపాయాల గురించి కూడా ఆ సమావేశంలో వారు చర్చించడం జరిగింది. వారు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించగలమని ప్రభుత్వం తరపున వారికి హామీ యివ్వడం జరిగింది. వీటన్నింటికి సంబంధించి లిఖిత పూర్వక హామీ కూడా యిస్తామని ఆ సమావేశంలో చెప్పడం జరిగింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కి సంబంధించి వారికి కొన్ని సబ్జక్టులు లేవు. వారి సబ్జెక్టుకు సంబంధించి వైద్య వృత్తి ప్రాక్టీసు విషయంలో కూడా వారికి తగిన అనుమతులు యిచ్చే విషయంలో వెసులుబాటు కల్పిస్తామని కూడా చెప్పడం జరిగింది. రెండు సంవత్సరాల క్రితం రూ. 9 వేలు ఉన్న స్టైఫండ్‌ను రూ. 18 వేలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగింది. ఆ స్టైఫండ్‌ను ప్రస్తుతం 15% మేరకు అంటే రూ. 21 వేలు వరకూ ప్రభుత్వం పెంచడం జరిగింది. జూనియర్ డాక్టర్లు కేవలం విద్యార్థులు మాత్రమే. ప్రతినెలా రూ. 21 వేలు స్టైఫండ్ రూపంలో జూనియర్ డాక్టర్లకు చెల్లిస్తుంటే వారు ప్రభుత్వ ఆసుపత్రులలోని పేద రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తూ సమ్మె చేస్తూండడం, వారు ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తూ గొంతెమ్మ కోరికలు కోరడం చాలా బాధాకరం.

MR. CHAIRMAN: Ngeswar Garu, Without any agenda, Minister for Medical Education is willing to make a statement on the Floor of the House. He has come forward to answer when M.V.S. Sarma and others said it’s an emergency issue. You have no patience to listen. You are elected from Graduates Constituency, Please listen.

శ్రీ కొండ్రు మురళి మోహన్ : అధ్యక్షా, చాలా ఎక్కువ మొత్తంలో జూనియర్ డాక్టర్లకు మనం స్టైఫండ్ చెల్లించడం జరుగుతుంది. మొదటి సంవత్సరం చదువుతున్న జూనియర్ డాక్టర్లకు రూ. 20,700/- రెండవ సంవత్సరం రూ. 21,700/- మరియు మూడవ సంవత్సరం రూ. 22,700/- చొప్పున జూనియర్ డాక్టర్లకు స్టైపెండ్ చెల్లించడం జరుగుతోంది. జూనియర్ డాక్టర్ల సమస్యల గురించి వార్తాపత్రికలు మరియు కొన్ని టెలివిజన్ చానళ్ల అతి ప్రచారం వల్ల సభ్యులు సభలో ఎక్కువగా మాట్లాడడం జరుగుతుంది. పర్మినెంట్ డాక్టర్లు ఉస్మానియా ఆసుపత్రిలో 538 మంది, గాంధీ ఆసుపత్రిలో 600 మంది పైగా ఉన్నారు. వ్యవస్థలో ఉన్న చిన్న చిన్న లోపాల వల్ల ప్రభుత్వం జూనియర్ డాక్టర్ల మీద ప్రభుత్వం ఆధారపడడం జరుగుతుంది. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, మౌలిక సదుపాయాలు, వారి పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుకు సంబంధించిన వెసులుబాటు మరియు ఇతర అనుమతుల విషయంలో ప్రభుత్వం వారిపట్ల చాలా సానుకూలంగా ఉంది. వారికి ఇచ్చిన అన్ని హామీలను, వారితో కుదుర్చుకున్న అన్ని ఒప్పందాలను తుచ తప్పకుండా అమలు చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంటే వారు యింకా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడం చాలా విచారకరం. ప్రభుత్వం చాలా సంఘాలతో దాదాపు 200 పైగా ఒప్పందాలను కుదుర్చుకోవడం జరిగింది. వైద్యసేవ ప్రజలకు అత్యంత ముఖ్యమైన సేవ.

ప్రభుత్వం ప్రజలకు బాధ్యత వహిస్తుంది కానీ కేవలం విద్యార్థులకు మాత్రమే కాదు. ఈ దేశంలో మొట్టమొదటిసారిగా మిగిలిన రాష్ట్రాలన్నింటికంటే మెరుగైన విధంగా మన రాష్ట్రంలో 108 సర్వీసును ప్రారంభించి విజయవంతంగా నడపడం జరుగుతుంది. మన రాష్ట్రాన్ని చూసి మిగతా రాష్ట్రాలలో కూడా ఈ 108 సర్వీసును ప్రారంభించారు. 104 సర్వీసును కూడా ఆంధ్రప్రదేశ్‌ను చూసి మిగతా రాష్ట్రాలు ప్రారంభించాయి. ఆరోగ్య శ్రీ పథకం కింద రూ. 1200 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. సుమారు రూ.300 కోట్లు పేద ప్రజలకు మందుల పంపిణీ కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడానికి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. కేవలం 850 మంది వైద్య విద్యార్థులు మాత్రమే రాష్ట్రంలో సమ్మెలో పాల్గొనడం జరుగుతుంది. నిన్ననే తెలంగాణ డాక్టర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గవర్నమెంటు డాక్టర్స్ అసోసియేషన్‌లకు సంబంధించిన ప్రతినిధులు జూనియర్ డాక్టర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించడం జరిగింది. వారికి కూడా వాస్తవ పరిస్థితిని వివరించడం జరిగింది. వారు కూడా జూనియర్ డాక్టర్ల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి చెంది జూనియర్ డాక్టర్ల సంఘ సభ్యులతో మాట్లాడి వారు చేస్తున్న సమ్మె అన్యాయమని చెప్పడం కూడా జరిగింది. ఈ విషయం మీడియా ద్వారా కూడా రావడం జరిగింది. శాసనపరిషత్తు సభ్యులందరూ విద్యావంతులు మరియు వివేకవంతులు. సభ్యులందరికీ ప్రజల్లో కూడా చాలా గౌరవం ఉంది. సభ్యులందరికీ కూడా జూనియర్ డాక్టర్ల సమస్యల పరిష్కారంకోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిపై వాస్తవ పరిస్థితిని గణాంకాలతో సహా వివరించగలం. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కట్టుబడి ఉందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: I have already announced that I have not admitted.

MR. CHAIRMAN: Don’t raise any adjournment motion.

ఉ.11.30

శ్రీ దాడి వీరభద్రరావు : జూనియర్ వైద్యుల విషయంలో మంత్రిగారు చెప్పాల్సింది చెప్పారు. కానీ వరుసగా మూడు నెలలపాటు జూనియర్ వైద్యులకు ఉపకార వేతనం ఇవ్వకపోవడం వల్ల అసలు సమస్య వచ్చింది. ఏ నెలకు ఆ నెల ఉపకార వేతనం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమవ్వడం వల్ల సమస్య ఉత్పన్నమైంది. అలాగే రెండు సంవత్సరాలకు ఒకసారి ఉపకార వేతనాన్ని పదిహేను శాతం వరకు పెంచుతామన్నారు. కానీ పెంచకపోవడంవల్ల సమస్య మొదటికొచ్చింది.

జూనియర్ వైద్యుల రెండవ డిమాండ్ లైబ్రరీని డెవలప్ చేయడం. వాళ్ళు అడగకుండానే ప్రభుత్వం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. అది వాళ్ళు అడగాలా? ఈరోజు ప్రభుత్వ పోస్టు గ్రాడ్యుయేషన్ కాలేజీలలో కూడా ఆన్‌లైన్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో లైబ్రరీల డెవలప్ చేయడంలో జాప్యం చేయాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం పది డిమాండ్లను అంగీకరించిందని, పదకొండవ డిమాండ్ మాత్రం చర్చలో ఉందని, మిగిలిన డిమాండ్లను కూడా పరిశీలన చేస్తామని గతంలో మంత్రి రవీంద్రగారు హామీ ఇచ్చారు. కానీ ఆ డిమాండ్స్ ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్ళే సరికి స్పష్టత లేకపోవడం వలన సబ్ కమిటీని వేశారు. అసలు సబ్ కమిటీని వేయాల్సిన అవసరమే లేదు. ఉపకార వేతనం విషయం ఒకటే తేలాలి. ఇతర రాష్ట్రాలలో కూడా నలభై నుండి యాభై వేల వరకు ఇస్తున్న పరిస్థితి ఉంది. ఛండీగడ్‌లో, రాజస్థాన్‌లో ఉపకార వేతనం ఎంత ఇస్తున్నారు?

చాలామంది శాశ్వత వైద్యులు ఉన్నారు ఏమీ ఇబ్బంది లేదని మంత్రిగారు చెబుతున్నారు. కానీ జూనియర్ వైద్యుల సమ్మె వల్ల రోగులు అంతా చనిపోతున్నారని, మిగిలిన వైద్యులు హాజరవుతున్నా జూనియర్ వైద్యులు హాజరు కాకపోవడం వల్ల ఆసుపత్రులన్నీ మూసే పరిస్థితి ఉందని షో ఇస్తున్నారు. అయితే జూనియర్ వైద్యులు కూడా రాత్రి, పగలు తేడా లేకుండా విధులు నిర్వర్తిస్తున్నారు. వాళ్ళకి సరైన వేతనం ఇవ్వడానికి ప్రభుత్వం కూడా ప్రతిష్టగా తీసుకొని తగిన చర్యలు తీసుకుని పరిష్కారం చేయాలి.

(సభ్యులు సర్వశ్రీ జెల్లీ విల్సన్, శ్రీ చేరుపల్లి సీతారాములు, డాక్టర్ కె.నాగేశ్వర్ తదితరులు లేచి నిలబడి మాట్లాడడానికి తమకు అవకాశమివ్వమని అధ్యక్షుల వారిని కోరసాగారు.)

మిస్టర్ ఛైర్మన్ ః లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతున్నారు. వారు నిలబడి ఉంటే మీరు మాట్లాడుతామంటారు. Nageshwar Garu, I can't expect from you. స్కూలులో పిల్లలైనా సరిగ్గా ఉంటారు. మీరు మాత్రం సరిగ్గాలేరు.

డాక్టర్ కె.నాగేశ్వర్ ః సార్, వాయిదా తీర్మానం ఇచ్చింది నేను.

MR. CHAIRMAN: Please take your seat, Minister for Medical Education voluntarily came with a statement out of the way when I permitted. మీరు మధ్యలో లేస్తే ఎలా ఉంటుంది. నాగేశ్వర్‌గారూ మీరు కూడా. I am very sorry, people should learn from us.

శ్రీ దాడి వీరభద్రరావు ః ప్రభుత్వం చెప్పిందని సర్టిఫికేట్స్ ఇవ్వడానికి వీలులేదని కళాశాల ప్రిన్సిపాల్స్ తిరస్కరిస్తున్నారు. రేపు పరీక్షకు వెళ్ళే వాళ్ళని ఇబ్బంది పెట్టడం రెచ్చగొట్టే చర్యే కదా. పరీక్షకు వెళ్ళే వాళ్ళకి సర్టిఫికేట్స్ ఇవ్వకుండా వాళ్ళ జీవితాలను, అకడమిక్ కెరీర్‌ను పాడు చేస్తున్నాము. అటువంటి విధానాలు మంచిది కాదు. ప్రభుత్వం కొంత కిందికి దిగి రాజీ ఫార్ములా చేసి వాళ్ళను చర్చకు

పిలిపించాల్సిన అవసరం ఉంది. గత మంత్రిగారు చేసిన దానిని మేము అంగీకరించడం లేదని చెప్పడం సరైన విధానం కాదు. వారు కూడా మంత్రిమండలిలో సభ్యులే కాబట్టి వారు చేసిన దానిని కూడా అంగీకరించి జూనియర్ వైద్యులను చర్చలకు పిలిపించి సమస్య పరిష్కరించి వాళ్ళు విధులకు హాజరయ్యేటట్లు చూడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబు ః అధ్యక్షా, సమస్య సున్నితమైనదనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు సబ్ కమిటీని వేయడం జరిగింది. సానుకూలంగా పరిష్కారం చేయలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఒక మెట్టు కిందికి దిగి పదకొండు డిమాండ్స్‌ను అంగీకరించడం జరిగింది. అప్పుడున్న మంత్రిగారు తీసుకున్న స్టాండ్స్‌ను మేము ఎక్కడా విభేదించలేదు. We are all working under collective responsibility and we don't have any apprehensions. కొత్తగా వచ్చిన మంత్రిగారు కూడా ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ముందుకెళుతున్నారు. రెండు మూడు ప్రధానమైన సమస్యలు లేవనెత్తారు కనుక మంత్రిగారు కూడా సమాధానం చెబుతారు. 850 మంది విద్యార్థులు చేస్తున్న దీక్షా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూల దృక్పథంతో పదకొండు డిమాండ్స్‌ను పరిష్కరించింది. దానిని మీరు తప్పకుండా గుర్తించాలి. మా బాధ్యతగా జూనియర్ వైద్యుల మీద సానుభూతి ఉంది కాబట్టి వారికి ఏ విధంగా చేయాలి, ఏమి చేయాలి అనే ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటున్నాము. ఎనిమిది, తొమ్మిది సంవత్సరాల తరువాత జూనియర్ వైద్యుల సమస్యలను పరిష్కరించడం జరిగింది. రెండు సంవత్సరాలకు ఒకసారి పదిహేను శాతం స్టైఫెండ్ పెంచుతామని ప్రభుత్వంతో జూనియర్ వైద్యులు ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ ఒప్పంద కాలం పూర్తి కాక ముందే తిరిగి ధర్నా చేయడం సమంజసమా.

(అంతరాయం)

డాక్టర్ కె.నాగేశ్వర్ ( మహబూబ్‌గర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః సార్, 2006 సంవత్సరంలో రెసిడెన్షియల్ పద్ధతి అమలు చేస్తూ ప్రభుత్వం రాతపూర్వకంగా జారీ చేసిన ఆదేశాలను అమలు చేయమని జూనియర్ వైద్యులు అడుగుతున్న ఒక్క డిమాండ్‌ను వెంటనే అమలు చేస్తామని ప్రభుత్వం చెబితే పది నిముషాలలో జూనియర్ వైద్యుల సమ్మెను విరమింపచేసే బాధ్యత మేము తీసుకుంటాము.

(సభ్యులు సర్వశ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్, ఎ.నర్సారెడ్డి, బి.మోహన్ రెడ్డి తదితర సభ్యుల చప్పట్లు)

డాక్టర్ కె.నాగేశ్వర్ ః అఖిలపక్ష ప్రతినిధి వర్గ సభ్యులను తీసుకుని ముఖ్యమంత్రిగారి దగ్గరకు నేను వెళ్ళినపుడు రెసిడెన్షియల్ పద్ధతికి జూనియర్ వైద్యులు అంగీకరిస్తారా అని ముఖ్యమంత్రిగారు అడిగారు. వాళ్ళ కోరిక అదేనని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాము. వారు సానుకూలంగా

స్పందించి రెసిడెన్షియల్ పద్ధతి న్యాయమైనదే కదా అని అన్నారు. అలాగే జూనియర్ వైద్యులు 24 గంటల ల్యాబ్ ఫెసిలిటీ అడుగుతున్నారు. అదే ఉస్మానియా, గాంధీ హాస్పిటల్‌లో 24 గంటల బార్ అడిగితే వెంటనే మంజూరు చేసేవారు. వాళ్ళు ల్యాబ్ అడిగారు కనుక మంజూరు చేయడం లేదు. రెసిడెన్షియల్ పద్ధతిని ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. రాతపూర్వకంగా ఇచ్చిన హామీని రియాల్టీలో ఎందుకు అమలు చేయరు. ముఖ్యమంత్రిగారు అంగీకరించలేదని చెప్పమనండి నేను వెళ్ళిపోతాను.

మిస్టర్ ఛైర్మన్ ః సీతారాములు గారూ.......

డాక్టర్ ఎస్.శైలజానాథ్ ః సార్.......

MR. CHAIRMAN: I am not allowing anybody.

Dr. S. SAILAJANATH: I am a Member of the Sub-committee and also a Doctor by Profession.

మిస్టర్ ఛైర్మన్ ః ఒక్క నిమిషం ఉండండి. సీతారాములుగారు మాట్లాడండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ)ః అధ్యక్షా, సమస్య పరిష్కారమైతే వైద్యుల సమస్యతోపాటు ప్రజల సమస్య కూడా పరిష్కారమవుతుంది. అసలు సమస్య పరిష్కారం కాకుండా మంత్రులు అర్ధగంట చొప్పున ఉపన్యాసమిస్తే ఏమి న్యాయం సార్. జూనియర్ వైద్యులు ముప్పై రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. వారి సమస్యను తక్షణం పరిష్కరించండి. నాలుగు రోజుల నుంచి అత్యవసర సర్వీసులు కూడా ఆగిపోయాయి. రోజుకు ముప్పై మంది, నలభై మంది, డెబ్బై మంది రోగులు చనిపోతున్నారు. అసలు మనం ప్రజల కోసం ఆలోచించడం లేదు.

శ్రీ జెల్లి విల్సన్ (అసెంబ్లీ) ః అధ్యక్షా ఈ సమ్మె పరిష్కారంలో డాక్టర్ల గొంతెమ్మ కోరికలు అనే పదాన్ని మన మంత్రిగారు వాడారు. అది సరైన అవగాహన కాదు. చర్చల పరిష్కారంలో మనం మంకు పట్టు పట్టామా? వాళ్ళది గొంతెమ్మ కోరికలా? అని జాగ్రత్తగా ఆలోచించి పరిష్కరించాలి. ఇవాళ సమస్య మొత్తం ప్రజానీకానికి సంబంధించింది. మరణాలు జరుగుతూ ఉన్నాయి. దీనికి ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి పరిష్కారం చేసే దిశగా సరియైన చర్యలు సత్వరమే తీసుకోవాలి.

ఉ. 11.40

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, జూనియర్ డాక్టర్లకు సంబంధించిన సమస్య చాలా చిన్నది. ప్రభుత్వము, జూనియర్ డాక్టర్లకు మధ్య గౌరవ సంబంధం ఉండాలి. డాక్టర్లకు సంబంధించిన 11 సమస్యలు తీర్చామని ప్రభుత్వం చెబుతోంది, స్టైఫండ్లకు సంబంధించి ఒక సమస్య ఉన్నదని అంటున్నారు. వైద్య శాఖకు క్రొత్త మంత్రిగారు వచ్చారు, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారికి సంబంధించిన స్టైఫండ్లను పెంచడం ద్వారా ఈ సమస్య పరిష్కారమవుతుంది, రోగులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలి. కిరణ్ కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఎన్నో సమస్యలను పరిష్కరించారు. కాబట్టి ఖచ్చితంగా దీనిని తొందరగా పరిష్కరించి ఒక నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. గేయానంద్ (అనంతపూర్, కడప, కర్నూలు) : అధ్యక్షా, ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలనుకుంటే, రెండు నిమిషాల్లో చేయవచ్చు. క్రొత్తగా వచ్చిన మంత్రిగారికి శుభాకాంక్షలు చెబుతున్నాము. ప్రభుత్వం ద్వారా 11 సమస్యలను తీర్చామని ఆయన చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా ఆయన మంత్రిగా మంచి ఇన్నింగ్స్‌ను ప్రారంభించవచ్చు. రూరల్ సర్వీసులకు సంబంధించిన అంశంలో జూనియర్ డాక్టర్లు వాటికి అనుకూలంగా లేరని ప్రభుత్వం చెబుతోంది. కానీ, వాళ్ళు రూరల్ సర్వీసులకు సంబంధించిన ప్రాపర్ గైడ్‌లైన్స్ ఇవ్వమని అడుగుతున్నారు. ఇన్నిరోజులు ప్రభుత్వం ఎందుకు గైడ్‌లైన్స్ ఇవ్వలేదు? దానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. స్టైఫండ్ అనేది చాలా ముఖ్యమైన అంశమని మంత్రిగారు అంటున్నారు. కానీ, డాక్టర్లు మాత్రం మాకు అది ముఖ్యమైన అంశం కాదని బహిరంగంగానే అన్నారు. కాబట్టి ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి, జూనియర్ డాక్టర్లతో నిజాయితీగా, చిత్తశుద్ధితో చర్చలు జరిపి, వాటికి సత్వర పరిష్కారం చేయాలి.

శ్రీ నారదాసు లక్ష్మణరావు(మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన సమస్యలు మాత్రమే కాదు, జూనియర్ డాక్టర్లకు సంబంధించి, 104, 108 ఉద్యోగస్తులకు సంబంధించి, ఇంకా అనేక సమస్యల పట్ల ఈ ప్రభుత్వం ఏ విధంగానూ స్పందించడం లేదు. ఇందులో అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు, రకరకాల సమస్యలకు సంబంధించిన వారు ఉన్నారు. అసలు ఏ వర్గం ప్రజల పట్ల కూడా సానుకూల వైఖరి ముఖ్యమంత్రిగారికి ఉన్నట్లు కన్పించడం లేదు. మా విజ్ఞప్తి ఏమిటంటే జూనియర్ డాక్టర్ల సమస్యను ముఖ్యమంత్రిగారు వెంటనే పరిష్కరించాలి. అదేవిధంగా 104, 108 ఉద్యోగస్తులు మొదలైన వారి సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః ( తూర్పుగోదావరి) అధ్యక్షా, derogatory terminology వాడారు. దానిని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను. ఉస్మానియాలోనూ, గాంధీలోనూ బార్లు కావాలంటే ప్రభుత్వం పెడుతుందనే మాట ఏదైతే ఉందో, దానిని రికార్డుల నుండి తొలగించాలి.

MR. CHAIRMAN : I will go through the records.

డా. కె. నాగేశ్వర్ ః బార్లు పెట్టడం అనేది ప్రభుత్వ విధానామా?

(అంతరాయం)

డా. ఎస్. శైలజానాథ్ ః అధ్యక్షా, ఇక్కడ ఉన్నటువంటి గౌరవ సభ్యులకు ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి...

మిస్టర్ ఛైర్మన్ ః సార్, వీటికి సంబంధించి జిస్ట్ చెప్పండి.

డా. ఎస్. శైలజానాథ్ ( సింగనమల) ః ఇది చాలా ముఖ్యమైన విషయం, దీనిమీద అందరూ మాట్లాడారు. ఈ రోజున వాళ్ళ డిమాండ్లు ఏమిటో అందరినీ ఆలోచించమని చెబుతున్నాను. వాళ్ళ మొదటి డిమాండు crucial and imperial demand గానూ ఉంటుంది. దానిలో regularization of the stipends. అంటే, రెగ్యులర్‌గా ఇవ్వమని. ఇందులో ట్రెజరీ నిబంధనలు అడ్డువస్తున్నప్పటికీ, డి.ఎం.ఈ. గారి దగ్గర డబ్బులు పోగేసి, కంటిన్యూగా డబ్బులు వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. Already, the Government had issued orders in the matter. అంటే, ఫస్ట్ డిమాండ్ సాల్వ్ అయిపోయింది. అటు తరువాత సభ్యులు అనేక విషయాలు చెప్పినవి డిమాండు ఛార్ట్‌లో లేవు. బహుశా వారు నెగోషియేషన్ క్రింద చెప్పి ఉండవచ్చు. నేను దీనిని చదివి వినిపిస్తాను. Hike in the stipends on par with that of other autonomous institutions in the State.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః ఇదంతా ఉపన్యాసం సార్.

శ్రీ ఎస్. శైలజా నాథ్ ః మీరు దయచేసి ఆపాలి సార్. ఇది డాక్టర్ల డిమాండ్ చార్ట్. మీకు వాళ్ళ మీద ఏ మాత్రం కన్‌సర్న్ లేదు.

శ్రీ బొత్స సత్యనారాయణ ః రూరల్‌కు సంబంధించి అవసరం లేదా, చెప్పండి.

(అంతరాయం)

డా. ఎస్. శైలజా నాథ్ : సార్, మొత్తం 13 డిమాండ్లు. వీటిల్లో 11 సమస్యలు పరిష్కారమయ్యాయి, ఇంకా రెండు ఉన్నాయి. స్టైఫండ్‌కు సంబంధించి రెండు సంవత్సరాల క్రితం 15 శాతం పెంపుదల చేస్తూ, రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచే విధంగా 2016లో ఆ అమోంట్ యొక్క నెంబర్‌ను రెవ్యూ చేసేవిధంగా agreement was duly signed by the Government. కేవలం రెండు సంవత్సరాల క్రితం అగ్రిమెంట్ చేసుకున్న రోజున తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నమాటలు మాకు తెలుసు. ఆ రోజున చంద్రబాబు నాయుడు గారు ఎంత పెంచారో, మా వీపుల మీద ఇంకా ఆ దెబ్బలు మాకు గుర్తు ఉన్నాయి. 2009లో అగ్రిమెంట్ చేసుకునే ముందు, అప్పుడు మొదటి సంవత్సరానికి రూ.8,395లు స్టైఫండ్ వచ్చాయి. అగ్రిమెంట్ చేసుకున్న తరువాత 2010 లో ఆ అమౌంట్ రూ.18,000లు ఇస్తున్నాము. ఈ రోజున ఆ అగ్రిమెంటును ఇంప్లిమెంట్ చేస్తే, అది 2016-17 సంవత్సరానికి గానూ, రూ.19, 20 వేలుగా పెరుగుతుంది. ప్రభుత్వం తరపునుంచి ఎక్కడా కూడా డీవియేషన్ లేదు. ఎం.సి.హెచ్ విద్యార్థికి గత సంవత్సరంలో సుమారు రూ.25,300లు, అదే రెండవ సంవత్సరానికి, రూ.23,000లు, తరువాత రూ.22,000లు వస్తుంది. ఇదంతా అగ్రిమెంట్లో ఉంటుంది. అయితే, అగ్రిమెంట్ చేసుకుని రెండు సంవత్సరాలు అయింది కాబట్టి, 2016వ సంవత్సరంలో ఆ బాండ్ మీద డిస్కస్ చేద్దామని ప్రభుత్వం అంటోంది. అంతేగాకుండా, రూరల్ సర్వీసులకు సంబంధించి ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఇక్కడ మీరందరూ క్లియర్‌గా వినాలి. Abolition of one year Government service after the completion of under Graduate and post Graduate course; provision of permanent Government jobs. దీనిని ప్రభుత్వం అయితే...

(అంతరాయం)

పూర్తిగా వినండి. ఇది ప్రభుత్వం వద్ద ఉన్న డాక్యుమెంట్. ఆ తరువాత provision of permanent Government jobs సార్. ఇక్కడే మొత్తం డిస్కషన్ పాయింట్ ఉంది. కోర్సులో భాగంగా విద్యార్థులనబడేవారు ప్రజల డబ్బులతో చదువుకున్నారు కాబట్టి, ప్రభుత్వ ఆసుపత్రులలో వివిధ స్థాయిలలో పనిచేయాలని ప్రభుత్వ వాదన. ఎవరిని ఎక్కడ వాడుకోవాలో ప్రభుత్వానికి తెలుసు. ఎం.ఎస్. వాళ్ళను ఎం.ఎస్‌గానూ, ఎం.డి. వాళ్ళను ఎం.డీలుగాను, ఎం.సి.హెచ్ వాళ్లను అలాగే వాడుకుంటుంది. డాక్టర్ల చదువు పూర్తి అయిపోయిన తరువాత సర్టిఫికేట్లు తీసుకుని బయటకు వెళ్ళిపోతారు. ఇది గవర్నమెంట్ ఉద్యోగం కాదు సార్. వారి చదువులో భాగంగా ఈ రాష్ట్ర ప్రజలకు ఉదాహరణకు ఉస్మానియా కాలేజీలో 6, 8 డి.ఎం. కార్డియాలజీ సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికీ మన దగ్గర చాలా వార్డులలో కార్డియాలజీ డాక్టర్లకు సంబంధించి చాలా ఖాళీలు ఉంటాయి. కారణమేమంటే, వీళ్ళందరూ ప్రైవేటు సెక్టారుకు వెళ్ళిపోవడం. దీనికి అబ్జక్షన్ లేదు. కానీ, ప్రభుత్వం ఏమంటున్నదంటే,

ఇన్ని కోట్ల రూపాయలను మీ మీద ఖర్చు పెట్టి, చదివించినప్పుడు ఒక సంవత్సరంపాటు మీ మీ చదువులలో భాగంగా పనిచేసి వెళ్ళమని అంటున్నది. అది కూడా అవసరమైన ప్రాంతాలలో. దీనికి సంబంధించి ఆ రోజున ఒక కన్‌సాలిడేటెడ్ పే కూడా నిర్ణయించడం జరిగింది. ఇది కూడా సుమారు రూ.20, నుంచి రూ.30 వేల దాకా ఉంది. ఇది నెగోషియేషన్ అని కూడా చెప్పాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : దీనిని మేము అప్రీషియేట్ చేస్తున్నాము. ప్రభుత్వం అన్న మాటలను మేము వాళ్ళ దగ్గర కూడా చెప్పాము.

డా. ఎస్. శైలజానాథ్ : ఇంతకు ముందు గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారన్నట్లుగా ఇందులో రెసిడెన్స్ సిస్టం లేదన్నారు. ఈ రోజున ఆర్గ్యుమెంట్లలో డాక్టర్ల వాదనలన్నీ తేలికగా వచ్చేసరికి మరిన్ని డిమాండ్లు ఇంకా ఎక్కువ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే డాక్టర్లపై దాడి జరిగినా, ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్ల మీద దాడి జరిగినా, అనేక సందర్భాలలో వీరిమీద క్రిమినల్ కేసులు పెట్టకుండా, చట్టం నుండి కూడా వీరిని కాపాడుతున్నాము. అంతేకాకుండా, డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీస్ చేసుకోవడానికి కూడా అనుమతిస్తున్నాము. అయినప్పటికీ డాక్టర్లు డ్యూటీ అవర్స్ అయిపోయిన తరువాత సాయంత్రం పూట ప్రైవేట్ ప్రాక్టీస్‌కు కూడా అనుమతించింది మా కాంగ్రెస్ ప్రభుత్వం.

(సభ్యుల చప్పట్లు)

ఎప్పుడైనా కానీ డాక్టర్లకు న్యాయం జరిగి ఉంటే, అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తప్ప ఇంకొకటి కాదు సార్. దయచేసి ఈ సమస్య పరిష్కారానికి అందరూ సహకరించండి. మరొక విషయం ఏమిటంటే, పి.జి. ఎంట్రన్స్ పరీక్షలు వ్రాసినప్పుడు విద్యార్థులకు ఏమన్నా డౌట్లుంటే ఓ.ఎం.ఆర్ షీట్ ఇవ్వడానికి కూడా ఎటువంటి డిమాండ్లు లేకుండానే ఒప్పుకున్న ప్రభుత్వం మాది. కానీ, రెండు సంవత్సరాల క్రితం ఏదైతే అగ్రిమెంట్ చేసుకున్నామో, ఆ అగ్రిమెంట్‌ను గౌరవిస్తున్నాము. దానిని కోర్టు గైడెన్స్‌లో భాగంగా చేసుకున్నాము. గతంలో కూడా డాక్టర్ల స్ట్రైక్‌లో కోర్టు ఇన్‌వాల్వ్ అయిన తరువాతనే అగ్రిమెంట్ జరిగింది. అందులో భాగంగా 15 శాతం చొప్పున క్రమం తప్పకుండా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక్కడ పెద్దలందరూ మరొక అంశం గమనించాలి. రెండు పి.ఆర్.సి.ల మధ్యలో ప్రైవేటు ఉద్యోగస్తుల జీతాలు పెరుగుతాయి. ఆ తరువాత సంవత్సరానికి రెండో, మూడో శాతం డి.ఎ.ను ప్రభుత్వం పెంచుతుంది. ఇదంతా ఆగ్రిగేట్ చేస్తే ఐదు సంవత్సరాలకు 30, 31 శాతం వరకూ పెరుగుతుంది. కానీ, రెండు సంవత్సరాలకు మాత్రం సుమారు 37.5 శాతాన్ని ప్రభుత్వం పెంచడానికి ముందుకు వచ్చింది. You should appreciate it and welcome it. దీనిని దృష్టిలో పెట్టుకుని మీరు పిల్లలతో మాట్లాడండి. వాళ్లల్లో ఉన్నటువంటి అపోహను తొలగించండి. మేమందరం కూడా వాళ్ల మీద చాలా ప్రేమగా ఉన్నాము.

అందుకే ట్రెజరీ రూల్స్‌కు ఇబ్బందులు వచ్చినా, వాటిని సడలించి డిఎంఇ గారి దగ్గర డబ్బులను నిలవ బెట్టి రెగ్యులర్‌గా డబ్బులు పెట్టే ఏర్పాట్లు చేస్తున్నాము. కనుక మమ్మల్ని మీరు తప్పు పట్టకూడదు. నిజంగా ఇంత గొప్పగా ఉన్నందుకు మీరు చాలా సంతోష పడాలి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః స్వర్ణయుగంగా .

డా. ఎస్. శైలజా నాథ్ ః మీ దగ్గర స్వర్ణయుగమంటే లాఠీ దెబ్బలాండీ !

***ఉ.11.50***

చంద్రబాబునాయుడుగారు తన మొత్తం పరిపాలనా కాలంలో ఒక్క పైసా కూడా పెంచిన పాపాన పోలేదు. మీకు మాట్లాడే హక్కు, అర్హత ఏమాత్రం లేదు. వేరే వాళ్ళు మాట్లాడితే వింటాం కాని, తెలుగుదేశం పార్టీవారు మాట్లాడే అవసరం లేదు. సుమారు 230 కోట్లను ప్రభుత్వ కళాశాలకు కేటాయించిన ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వమే అని గుర్తుపెట్టుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: అందరూ మాట్లాడితే ఎవరికీ వినపడదు. వీరభద్రరావుగారు ఒక్క నిమిషం. నాగేశ్వరరావుగారు మీరు కూర్చోండి. డిస్కషన్ పైన స్టేట్‌మెంటు ఇచ్చారండీ. ఉదయం ఈ సంఘటనను లేవనెత్తినపుడు ఎమర్జెన్సీ డిస్కషన్ చేయాలి అన్నారు. The entire State is concerned and we are also concerned. The Minister voluntarily came forward with a statement. మన ప్రొసీజర్ ప్రకారం అయితే గవర్నర్ అడ్రస్ మీద డిస్కషన్ చేయాలి. The Government is ready to give a statement on this matter. ఎమర్జెన్సీ వార్డులో రోగులకు చికిత్స జరుగుతుందా లేదా అని అడుగుదామంటే నాకే అవకాశం రావడం లేదు. మీరు నన్ను అలౌ చేయడం లేదు. I am most worried about the patients in the emergency ward. సభ జరపాలి అంటే ఒక పద్ధతి ప్రకారం జరపాలి. గవర్నర్ అడ్రస్ మొదలవుతుంది. I am calling from the opposition side only. అప్పుడు కూడా డిస్కస్ చేయండి. On priority, I direct the Government to reply *prima facie* on the Doctor's issue and then go to the other matters. ఏదైనా ఒక ఏర్పాటు చేసుకొని మనం నిర్ణయించుకుందాము.

శ్రీ దాడివీరభద్రరావు: అధ్యక్షా! ముఖ్యమైన సమస్య కాబట్టి దీనిమీద చర్చ జరిపారు. మంత్రిగారు తమంతట తామే వచ్చి స్టేట్‌మెంటు ఇచ్చారని తమరు చెప్పారు. మేము అలా భావించడంలేదు. శర్మగారు, మిత్రులందరూ వాయిదా తీర్మానం ఇచ్చి, వారు మెన్షన్ చేసిన తరువాత తమరు చర్చకు అవకాశం ఇస్తే మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు. మంత్రిగారు స్వయంగా వారంతటవారే ఇనీషియేట్ చేసి స్టేట్‌మెంటు ఇచ్చినట్లయితే ప్రింటెడ్ స్టేట్‌మెంట్ సర్కులేట్ చేసి ఉండాలి. మాకెవరూ సర్కులేట్ చేయలేదు కాబట్టి . . .

మిస్టర్ ఛైర్మన్: అందుకోసమే Under Rule 70 (Call Attention) కింద రండి అని నేను అన్నాను. The Government will come with a clear statement and everything will be recorded అని నేను ఉదయం 10 గంటలకు చెప్పాను. In the meanwhile, repeatedly all Members are coming from all the sides.

శ్రీ దాడివీరభద్రరావు: అందుకనే we are thankful to the Chair Sir, వాయిదా తీర్మానం మీద స్పందించారు, ప్రభుత్వం స్పందించేలా చేశారు చాలా సంతోషం. మంత్రిగారు మమ్మల్ని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. ఈ విషయాన్ని రాజకీయం చేయకూడదు. మంత్రిగారు డాక్టరు అయివుండి కూడా అలా మాట్లాడితే ఎలా సార్.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావుగారు, మంత్రిగారు నవ్వుతూ అన్నారు. నవ్వుతూ అంటే కూడా సీరియస్‌గా తీసుకుంటే ఎలా?

శ్రీ దాడి వీరభద్రరావు: అదే సార్, మంత్రిగారు, చంద్రబాబునాయుడుగారు గురించి చెప్పారు కానీ కేబినెట్‌లో ఉన్న హెల్త్ మినిస్టరుగారు, ఈ పోర్ట్‌ఫోలియో నేను చేయలేక పోతున్నాను ఒక అర్ధ రూపాయి కూడా ప్రభుత్వం నాకు ఇవ్వడంలేదు, ఆసుపత్రులను ఏమి చేయాలో నాకు అర్ధం కావడంలేదు, మందులు లేవు, మాకులు లేవు, డాక్టర్లు లేరు, ఇందులో పనిచేయడం నాకు సిగ్గుగా వుందని అన్నారని ఆయన పోర్టుఫోలియో పీకేసి, ఇంకొకరికి అదే పోర్టుఫోలియో ఇచ్చారు. అయన ఆరోగ్యం బాగాలేక సిక్ అయ్యారు. ఇది మన రాష్ట్రం తాలూకు పరిస్థితి. చంద్రబాబునాయుడుగారి గురించి మాట్లాడకుండా ముందు మీ మంత్రుల గురించి మాట్లాడండి. మీ మంత్రి మండలి గురించి, మీ మంత్రి గారి తాలూకు ఆరోగ్యం గురించి మాట్లాడండి, మీ వైద్య శాఖా మంత్రి గారి ఆరోగ్యం ఎలా ఉందో ఒకసారి వెళ్ళి పరామర్శించండి. ఎందుకు సార్ ఇదంతా. దయచేసి ఈ సమస్యను వెంటనే పరిష్కరించండి. సభ్యులుగా ప్రశ్నించే హక్కు మాకందరికీ ఉంది. విద్యార్ధులు, పిల్లలు అందర్ని సానుకూల ధృక్పదంతో చూడాలి. ఒక్క పిజి విద్యార్ధులే కాదు ఎంబిబిఎస్ చదువుకునేటువంటి పిల్లలందరూ కూడా రేపటి రోజున వాళ్ళందరికీ

కూడా లాభం జరుగుతుందని ఈ సబ్జెట్ గురించి ఎదురుచూస్తున్నారు. వైద్య విద్యార్థులందరూ కూడా ఈ విషయంలో ఆసక్తి కలిగిఉన్నా రు. మీరు సబ్ కమిటీలో ఉన్నారు కాబట్టి డాక్టర్లందరికీ నష్టం కలిగించే విధానానికి దారి చూపించకుండా, సబ్ కమిటీని రద్దు చేసి మురళిగారికి అధికారాలిమ్మనండి. ఆయన నెగోషియేట్ చేస్తారు. రూపాయో, అర్థో పెంచి రాజీ మార్గం చూపించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించ వలసిందిగా కోరుతున్నాము.

12.00

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, శర్మగారు లేబరు యాక్ట్ క్రింద అనేక రకాల అగ్రిమెంట్లు చూచుంటారు. కాని అగ్రిమెంటు కంప్లీట్ అవకుండా శాలరీస్ రివిజన్‌కు వచ్చినటువంటి సందర్భం ఎక్కడైనా ఉందా?

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ : ఒక ఇరవై, ముప్పయి ఉంటాయండి

(అంతరాయం)

Sri Kanna Lakshminarayana: Once in two years అని ఒక అగ్రిమెంట్ ఉంది...

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ : అది ట్రేడ్ యూనియన్ కాదు సార్, వాళ్లు విద్యార్థులు సార్. You are dealing with the students as if they are a trade union, that is where you are primarily wrong.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : విద్యార్థులు కావచ్చు, ట్రేడ్ యూనియన్లైనా కావచ్చు, ఎవరైనా కావచ్చు, రివిజన్ ఆఫ్ స్టైఫండ్ రెండు సంవత్సరాలకొకసారి ఉంటుందని ఒక ఒప్పందం చేసుకున్నాము. రెండు సంవత్సరాలు పూర్తి కాకుండా రివిజన్ ఆఫ్ స్టైఫండ్ అనేది ఎంతవరకు సమంజసం? దాని పేరుమీద ప్రజల్ని ఇబ్బంది పెట్టడం ఎంత వరకు కరెక్ట్?

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విజాఖపట్నం) : అధ్యక్షా, అటానమస్ కాలేజీలు, మామూలు ప్రభుత్వ కాలేజీలు అని రెండు రకాల కాలేజీలు పెట్టినప్పుడు రెండు రకాల పే స్ట్రక్చర్స్ వచ్చాయి. దానివల్ల, విద్యార్థుల డిమాండు ఏమిటంటే, revision of stipend on par with autonomous colleges. సాధారణంగా, తెలివైన విద్యార్థులు పెద్ద కాలేజీలైన ఉస్మానియా, కె.జి.హెచ్. వంటి వాటికి మొదటి ప్రాధాన్యతనిస్తారు. నెక్ట్స్ బ్యాచ్ అటానమస్‌కు వెళతారు. అంటే, relatively meritorious people are getting less stipend when compared to the relatively less meritorious people in autonomous colleges. It is something to do with their intellectual wave length and thought. The Government should appreciate that point. ఇది డబ్బుల సమస్యగా చూడకూడదు. అలాగే, కాలేజీలలో ఫ్యాకల్టీ సరిగా లేనందున, Medical Council of India

recognition కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. We have to look into this aspect. వాళ్లు దానిని స్పీడప్ చేయమని, number of seats పెంచమని అడుగుతున్నారు. ఈ విషయంలో wholesome approach తీసుకొని దానిని పరిష్కరిస్తే సమస్య పరిష్కారమవుతుంది. దీని మీద చర్చకన్న నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఫిక్స్‌డ్ మైండ్‌తో కాకుండా వాళ్లతో ఓపెన్ మైండ్‌తో చర్చలు జరపాలి. Entering into a wage agreement is not a criterion. Even under Trade Union Act, I.D. Act, agreement can be revoked from either side with 30 days notice. There are instances where we have re-opened number of agreements. ధరలు పెరిగి విద్యార్థులు ఇబ్బందులలో ఉన్నప్పుడు విద్యార్థులతో ఓపెన్‌గా ఫ్లెక్సిబుల్‌గా ఉంటే బావుంటుంది. A little amount of flexibility from the side of the Government, especially under the leadership of the new Health Minister and also Dr. Sailajanath వీళ్లందరూ ఒక పరిష్కారాన్ని కనుక్కోవాలి. They seem to be concerned, but they are unable to clinch the issue effectively. వారు ఫ్లెక్సిబుల్‌గా ఉండి ఒక ఇరవై నాలుగు గంటల లోపు దానిని పరిష్కరిస్తే, we will be the happiest people.

Mr. Chairman: (referring to Sri Rudraraju Padma Raju), I am not allowing you now. I congratulate you on being appointed as Whip.

శ్రీ బొత్స సత్యనారాయణ (చీపురుపల్లి ) : ఈ రోజు తమరు తీసుకున్న నిర్ణయం, ఈ రాష్ట్రంలో ఒక అత్యవసరమైన సమస్య, అందరికి సంబంధించిన సమస్య కాబట్టి అది నిబంధనలలో ఉన్నప్పటికీ, లేనప్పటికీ కూడా ఆ చర్చను: జూనియర్ డాక్టర్లకు సంబంధించిన చర్చకు అనుమతించినందుకు మా కాంగ్రెస్ పార్టీ పక్షాన మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను, జూనియర్ డాక్టర్లు అడిగిన డిమాండ్లను మా సబ్ కమిటీలో సభ్యుడైన మంత్రి శైలజానాథ్ గారు మాకు తెలియజేశారు. రెండు విషయాలలోనే వారికి ఒప్పందం కుదరనిది లేదు. ఒకటి స్టైఫండు, రెండవది గ్రామీణ ప్రాంతాలలో కనీసం ఒక సంవత్సరమైనా పని చేయడం. అయితే మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పని చేయడం ఒక్క సంవత్సరమే కాని కొన్ని రాష్ట్రాలలో అయితే మూడు, నాలుగు సంవత్సరాలు పని చేయడం జరుగుతుంది. పోయిన సంవత్సరం క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం, వ్రాసుకున్న బాండ్ల గురించి రెవ్యూ చేయడం ఎంత వరకు సమంజసం అనేది మన గౌరవ సభ్యులు, మన రాష్ట్ర ప్రజానికం తెలుసుకోదగ్గ విషయం.

రెండవది స్టైఫండు విషయం. దానిని గురించి ఏ మార్పులు, చేర్పులూ చేసినా ఒక శాస్త్రీయమైన విధానమంటూ ఉండాలి. భౌగోళికంగా తీసుకుంటే మన రాష్ట్రం ఒక దేశం కాదు. భారత దేశంలో ఒక రాష్ట్రం మాత్రమే. మన చుట్టు ప్రక్కలోనున్న ఏ రాష్ట్రాలైనా భౌగోళికంగా, ఏ రకంగా కాని ఏ ఇండెక్స్‌లో నైనా చూసుకున్నా తమిళనాడు, మహరాష్ట్ర, కేరళ, ఒరిస్సా లను తీసుకొని వాటితో కంపేరు చేయండి. ఈ రోజు మా మంత్రిగారు చెప్పినట్టు మీరు అడుగుతున్నది ఇరవై అయిదు వేలు అనుకుంటే ఇప్పుడిచ్చేది ఇరవై ఒక వేలు అయితే మిగిలిన నాలుగు వేలు మంత్రిగారి జేబులోంచి గాని, నా జేబులోనిదో లేక ఈ సభ

తాలుకా ప్రాపర్టీ నుంచో కాకుండా ప్రజల తాలుకా ధనాన్ని ఏ విధంగా ఇవ్వాలి అనేది మనము ఆలోచించాలి. ఏదైనా ఒక ఇండెక్స్ గాని లేక ఏదైనా ఒక క్రైటీరియా గాని ఉండాలి.

ఏంసీఐ చెప్పి ఉంటే భారత దేశంలో అన్ని రాష్ట్రాలు ఇచ్చి ఉండేది. అది మా బాధ్యత కూడా అవుతుంది. మొదటగా రెండు సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేస్తామన్న దానికి అన్ని పార్టీలకు ఉన్న కమిట్‌మెంట్ దృష్ట్యా, ఈ సభకు ఉన్న కమిట్‌మెంట్ దృష్ట్యా అందరూ ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సమస్యను ఏదో భూతద్దములో చూపించకుండా దయచేసి అర్ధం చేసుకోండి. ఎనిమిది వందల మంది పి.జి. విద్యార్థులు మాత్రమే స్ట్రయిక్‌లో పాల్గొంటున్నారు. ముందుగా జూనియర్ డాక్టర్లను వారి వారి విధుల్లో చేరమనండి తరువాత మంత్రిగారితో మాట్లాడమనండి. వారి పట్ల మాకు, మా ప్రభుత్వానికి కూడా ప్రత్యేకమైన అభిమానం ఉందన్న విషయం అర్ధం చేసుకోండి. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం తరుపునా రెండు, మూడు రోజులలో తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామనే ఆశాభావం మీ ద్వారా వ్యక్తం చేస్తున్నాను.

12.10pm

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, మంత్రిగారు తీర్మానం ప్రవేశపెడతామన్నారు. బొత్స సత్యనారాయణ గారు తలచుకుంటే జరగనిది ఏదైనా వుందా సార్?

Mr. Chairman: Direction to the Government to take the suggestions from the House and finalise the settlement as early as possible. సమస్యను త్వరగా పరిష్కరించమని హౌస్‌లో అందరూ ఏకగ్రీవంగా కోరుతున్నారు. ఆదిశలో చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం కూడా చెప్పడం జరిగింది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఈనాడు జూనియర్ డాక్టర్స్ చేస్తున్నటువంటి సమ్మె వల్ల రాష్ట్రంలో ఉన్నటువంటి పేద రోగులు ఎంత ఇబ్బంది పడుతున్నారో మనకందరికీ తెలుసు. ఈనాడు ప్రభుత్వం లక్షలాది, కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న పరిస్థితుల్లో వారు తమ సామాజిక బాధ్యతగా భావించి పని చేయాలి. పట్టభద్రులు గానీ, పోస్టు గ్రాడ్యుయేట్లు గానీ, సూపర్ స్పెషాలిటీ చేసిన డాక్టర్స్ గానీ వాళ్లంతా కనీసం రెండు సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాలలో విధిగా పని చేసేలా మనం ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేద్దామని మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ( చిత్తూరు ) ః సార్, నేను doctor-cum-MLC గా వున్నాను కాబట్టి కొన్ని విషయాలు చెప్పదలుచుకున్నాను. ఈ జూడాల సమస్యను పరిష్కరించక పోవడం వల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య బడ్జెటు క్రింద నెలకు రూ.300కోట్లు ఖర్చు పెడుతున్నాం . అందులో 50 శాతం మెడికల్ కాలేజీ హాస్పిటల్స్‌కు ఖర్చు పెడుతున్నాం . అంటే దగ్గర దగ్గర రూ.5కోట్లు నష్టం జరుగుతోంది. ఈరోజు టీచింగ్ హాస్పిటల్స్‌లో 20 శాతం బెడ్ స్ట్రెంగ్త్ తగ్గిపోయింది. జూడాలు డిమాండ్ చేస్తున్న స్టైఫండ్‌కు పది, పదిహేను కోట్ల రూపాయలు ఇస్తే సరిపోతుంది. ఈ సమ్మె వల్ల కొన్ని వందల ప్రాణాలు పోతున్నాయి. Once died, we cannot get back the life. మినిష్టర్‌గారు ఇంతకు ముందు చెబుతున్నారు, అది కరెక్టు కాదు. Stipend is not on par with other States. ఢిల్లీ, పంజాబు, హర్యానా వంటి రాష్ట్రాలలో హెల్త్ బడ్జెటు ఎక్కువగా వుంది. కేరళ రాష్ట్రంలో హెల్త్ బడ్జెటు 8శాతం ఉంటే, మన రాష్ట్రంలో 3 శాతం మాత్రమే ఉంది. ఈ మధ్య జరిగిన సర్వేలో – ప్రజారోగ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ చిట్టచివర్లో వుందని వెల్లడైంది. దానికి మనం సిగ్గు పడాలి. గవర్నమెంటు హాస్పిటల్స్ ద్వారా రాష్ట్రంలో కేవలం 20 శాతం వైద్య సేవలు మాత్రమే అందుతున్నాయి. 530 మంది వైద్యులు ఉస్మానియా ఆసుపత్రిలో ఉన్నారు. కానీ ఈరోజు చూస్తే – అక్కడ 15 నుంచి 20 శాతానికి మించి సర్జరీలు జరగం గానీ, అవుట్ పేషంట్స్ గానీ రావడం లేదు. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఈ సమస్యను త్వరగా పరిష్కరించి వుంటే కొన్ని వేల మంది ప్రాణాలు నిలిచేవి. దీన్ని monetary aspect లో చూడవద్దు. దీని మూలంగా similar demands వస్తాయని అంటున్నారు, అది తప్పు . దీన్ని సెపరేటుగా చూడాలి. గతంలో జూడాలకు సంబంధించి ఒక సమస్య వస్తే రాజశేఖర్ రెడ్డి గారు దాన్ని overnight పరిష్కరించారు.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అధ్యక్షా, సభలో ఉన్న సభ్యులందరూ కూడా డాక్టర్స్ పట్ల కన్‌సర్న్ చూపించారు, చాలా సంతోషం . ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారికి గానీ, ఈ ప్రభుత్వానికి గానీ, పెద్దలందరికీ కూడా డాక్టర్స్ మీద కన్‌సర్న్ వుంది. అందువల్లే ఎక్కడా లేని విధంగా ట్రెజరీ రూల్స్‌ను క్రాస్ చేసి వారికి నెలా నెలా స్టైపెండ్ ఇవ్వడం జరుగుతోంది. ఫైనాన్స్ మినిష్టర్ గారు చాలా ఇబ్బంది పడి అందరినీ కూర్చోబెట్టి చర్చించి వారికి స్టైపెండ్ నెలా నెలా ఇవ్వడం జరిగింది. అసలు ఈ స్ట్రైక్ రావడానికి కారణం – వారికి స్టైపెండ్ నెలానెలా రావాలని. వారికి స్టైపెండ్ నెలానెలా ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. మిగతా రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే స్టైపెండ్ ఈ రాష్ట్రంలో ఎక్కువ ఇస్తున్నట్లే. ప్రక్కన వున్న అస్సాం రాష్ట్రంలో డాక్టర్స్ ఖచ్చితంగా ఐదు సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాలలో పని చేయాలని నిబంధనలు పెట్టుకున్నారు. ఎంసిఐ రూల్స్ గురించి మాట్లాడారు, దానికి సంబంధించి ఈ ప్రభుత్వానికి అన్ని విధాలా కన్‌సర్న్ వుంది. అవసరమైనవన్నీ చేస్తున్నాం . మెడికల్ కాలేజీలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రింద ఎక్విప్‌మెంటు కోసం రూ.270కోట్లు ఇవ్వడం జరిగింది. ప్రతి సంవత్సరమూ ఎక్విప్‌మెంటు కోసం రూ.25కోట్లు కేటాయిస్తున్నాం, ఇప్పటికే రూ.25కోట్లు కేటాయించి

ఖర్చు పెడుతున్నాం . ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన ఎక్విప్‌మెంటు కోసం రూ.65కోట్లు ఖర్చు పెడుతున్నాం రిమ్స్‌లో దగ్గర దగ్గర రూ.600కోట్లు ఖర్చు పెట్టాం . ప్రజా సంక్షేమం కోసం, ప్రజారోగ్యం కోసం ఈ ప్రభుత్వం చాలా ఎక్కువగా ఖర్చు పెడుతోంది. జూడాల పట్ల మాకు కన్‌సర్న్ వుంది, చర్చలకు మేము ఎప్పుడూ రెడీనే. వారికి కావలసినవి ఇవ్వడానికి మేము రెడీగా వున్నాం . ప్రభుత్వానికి ఇదొక్కటే కాదు, మిగతా సెక్టార్ల పట్ల కూడా బాధ్యత వుంది. చేసుకున్న అగ్రిమెంటు ప్రకారం ఇప్పటికే అన్నీ ఒప్పుకున్నాం కాబట్టి దయచేసి వారు సమ్మెను విరమించి విధులకు హాజరు కావాలని చెప్పండి. సభలో అందరూ ఒప్పుకున్నారు కాబట్టి ఏదైనా వుంటే దాన్ని సానుభూతితో పరిశీలిస్తాం, ఏప్రిలో కూర్చుందాం, మీ సమస్యలను సానుభూతితో పరిశీలిస్తామని కూడా వారికి చెప్పాం . మా ఎదురుగా ఓ.కె. అంటున్నారు గానీ బయటకు వెళ్లొచ్చి ' నో ' చెబుతున్నారు. నాగేశ్వర్ గారు వారి తరపున రెప్రజెంట్ చేస్తున్నారు కాబట్టి వారికి కూడా చెప్పాం . తెలంగాణా డాక్టర్స్ అసోసియేషన్, గవర్నమెంటు డాక్టర్స్ అసోసియేషన్, ఎంసిఐ డాక్టర్స్ అసోసియేషన్ అందరూ రావడం జరిగింది. అందరికీ చెప్పాం, వాళ్లంతా కూడా ఒప్పుకోవడం జరిగింది చాలా చక్కగా వుంది, ప్రభుత్వం ఒప్పుకుంది కాబట్టి మేము ఖచ్చితంగా జూడాలను సమ్మె నుంచి విత్‌డ్రా చేయిస్తామని చెప్పారు. అయితే బయటకు వెళ్లిన తర్వాత మాట్లాడిన మాటలకు సీనియర్ డాక్టర్స్-జూనియర్ డాక్టర్స్ మధ్య ఘర్షణ కూడా జరిగింది. ఏవిధంగానైనా వారిని సమ్మె నుంచి విత్‌డ్రా చేయిస్తామని సీనియర్ డాక్టర్లు మళ్లీ వచ్చి చెప్పారు. వాళ్లు విరమించకపోతే మేము ఛార్జ్ తీసుకుంటామన్నారు. వాళ్లు అన్యాయంగా మాట్లాడుతున్నారని చెప్పడం జరిగింది. ప్రజల తరపున ప్రభుత్వం పని చేస్తుందే గానీ మా వ్యక్తిగతానికి కాదు. మా సీనియర్ మంత్రిగారు చెప్పినట్లు మేము ప్రజల తరపున కస్టోడియన్స్‌గా వుంటాం . అన్ని విధాలుగా వారికి తోడుగా వుంటామని, ప్రజారోగ్యం పట్ల మాకు ఖచ్చితంగా కన్‌సర్న్ వుందని మీద్వారా అందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః (మైకు లేదు) ఎసిబి రిపోర్టును బయట పెట్టమని కోరుతున్నాం . రిమాండ్ రిపోర్టులను బయట పెట్టమని కోరుతున్నాం సార్. మంత్రిగారిని రాజీనామా చేయమని కోరుతున్నాం.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః ముందు మీ ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే తర్వాత అందరూ చేస్తారు.

శ్రీ దాడి వీరభద్రరావుః యస్., మేము సిద్ధంగా వున్నాం .

శ్రీ టి. భానుప్రసాదరావు ( స్థానిక సంస్థలు ) ః పనికి ఆహార పథకానికి సంబంధించిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుంటే పట్టుకున్నపుడు మీ వాళ్లు ఎంతమంది రాజీనామా చేశారు? మీ మంత్రులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు కదా! అప్పుడు రాజీనామా చేశారా?

Mr. Chairman: House should go with the discussion on motion of thanks to the Governor's address.

Sri Dadi Veerabadhra Rao: ACB దాడుల మీద డిస్కషన్ పెట్టండి సార్, it is also very important Sir.

(ఈ సందర్భంగా టిడిపి సభ్యులు – మంత్రిగారు రాజీనామా చేయాలి అంటూ పెద్దగా నినాదాలు చేశారు.)

Mr. Chairman: If you don't want discussion on the Governor's address is a different matter. If you want to go.....

(Interruption)

శ్రీ వై. శివరామిరెడ్డి ( స్థానిక సంస్థలు ) ః మా మంత్రులు డిస్కకస్ చేయడానికి సిద్ధంగా వున్నారు.

శ్రీ చెరుపల్లి సీతారాములుః మద్యం మాఫియా మీద చర్చ టేకప్ చేయండి సార్!

శ్రీ దాడి వీరభద్రరావుః ప్రభుత్వమే ఎసిబి రెయిడ్స్ చేయించింది. దాని మీద మాట్లాడడానికి అభ్యంతరమేమిటి? దాని మీద చర్చ జరిపించండి. మంత్రిగారి మీద ఆరోపణలున్నాయి కాబట్టి మంత్రిగారిని రాజీనామా చేయమనండి. రాజీనామా చేయించి మాట్లాడించండి.

శ్రీ వై. శివరామిరెడ్డిః మీ చంద్రబాబు నాయుడు గారి మీద ఆరోపణలు వస్తే ఎన్నిసార్లు రాజీనామా చేయించారు వీరభద్రరావు గారూ?

12.20 pm

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఏసీబీ రిపోర్ట్ టేబుల్ మీద ఎప్పుడు పెడతారో అడగండి.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు ః అధ్యక్షా, స్పెసిఫిక్ ఫార్మ్‌లో వస్తే డిస్కస్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి ఆ విధంగా రావాలని గౌరవ లీడర్ ఆఫ్ అపోజిషన్‌ను కోరుతున్నాను. ఏవైతే ఆరోపణలు వచ్చాయో, ఆ ఆరోపణల మీద రాజకీయలబ్ధి పొందాలన్న ఆలోచనతో ఉన్న వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మేము తప్పకుండా సమాధానం చెపుతాం. స్పెసిఫిక్ ఫార్మ్‌లో వచ్చినప్పుడు దానిని అడ్మిట్ చేయమని కోరుతున్నాను. కేవలం వచ్చిన ఆరోపణల మీద వారు డిస్కషన్‌కు కోరుతున్నారు. అనేక అంశాలపైన బాధ్యతతో సమాధానం చెబుతున్నాం. జూనియర్ డాక్టర్లు చేస్తున్న సమ్మె విషయంపై కూడా గౌరవ మంత్రివర్యులు బాధ్యతతో ఈరోజు సమాధానం చెప్పారు. కాబట్టి, ఈ అంశంపై కూడా స్పెసిఫిక్ ఫార్మ్‌లో వస్తే సమాధానం చెప్పవలసి ఉంది. మీరు ఈ రోజు క్వశ్చన్స్‌కు deemed to be answered అని చెప్పారు. రెండవ అంశం, ఈ విషయంలో లేని పోని ఆరోపణలను ప్రభుత్వంపై మోపడానికి ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవం.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

తెలుగుదేశం సభ్యులు భుజాలు ఎందుకు తడుముకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. ఆరోపణలు చేస్తున్న వారి గురించి చెబుతున్నాం. ఎవరిపైన అయినా ఆరోపణలు చేస్తే, వారు సమాధానం చెప్పుకునే అవకాశం కూడా రావాలి. మా సహచర మంత్రివర్యులపై ఆరోపణలు వచ్చినప్పుడు, ప్రభుత్వ పరంగా నిలబడి సమాధానం చెపుతాం. మాపై వచ్చిన ఆరోపణలకు తప్పకుండా సమాధానం చెపుతాం. I request the LoP to come in different form. మీరు ఎలౌ చేసినప్పుడు దానిపై చర్చ జరుగుతుంది. తప్పకుండా సమాధానం కూడా చెప్పడం జరుగుతుంది.

(ఎక్సైజ్ మంత్రి గారు రాజీనామా చేయాలంటూ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

MR. CHAIRMAN : Veerabhadra Rao garu, I will allow you. One thing. మనం డిస్కషన్‌కు వెళ్లాలా, వద్దా అనేది పాయింట్. We will take up on $16^{th}$. నర్సిరెడ్డి గారూ, రాజేంద్రప్రసాద్ గారూ దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేశారని మంత్రి గారు చెబుతున్నారు. మేమేమి ఆరోపణలు చేయలేదు. ఇవ్వన్నీ కూడా ఏసీబీ కేసు డైరీ రిపోర్టులు. ఇవ్వన్నీ కూడా వివిధ జిల్లాలలకు సంబంధించి ఏసీబీ కేసు డైరీలో పెట్టిన రిపోర్టులు. ఎఫ్ఐఆర్ తెలుగుదేశం వాళ్లు వ్రాయలేదు.

(సభలో నవ్వులు)

రిమాండ్ రిపోర్ట్ తెలుగుదేశం వాళ్లు వ్రాయలేదు. ఇవ్వన్నీ ప్రభుత్వం చేత రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేయబడిన ఏసీబీ సంస్థ వ్రాసిన రిపోర్టులు. ఏసీబీ అనేది ప్రభుత్వ సంస్థ. ప్రభుత్వం నియమించినటువంటి ఏసీబీ రిమాండ్ రిపోర్ట్‌లో, ఎఫ్.ఐ.ఆర్‌లో ఆరోపణలను లాడ్జ్ చేసింది. తెలుగుదేశం వాళ్ళేమి లాడ్జ్ చేయలేదు. మేమేమి డిజీపీలం కాము. వాళ్లు లాడ్జ్ చేసిన దాని మీద చర్చించాలంటున్నాం. తరువాత 560 పేజీలతో రిపోర్ట్ ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని చెప్పడం జరిగింది. నేను ఒక రిపోర్ట్ కాపీని ఇవ్వమని లిఖితపూర్వంగా అడిగినా ఇంతవరకు నాకు ఇవ్వలేదు. . శాసనసభ, శాసన మండలి సభ్యులెవరైనా సరే ఉత్తరం వ్రాస్తే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని మీరు కూడా చెప్పారు. సమాధానం ఇవ్వకపోతే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద ట్రీట్ చేయడం జరుగుతుందని ఈమధ్యనే స్పీకర్ గారు కూడా రూలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్ట్ కాపీని ఇవ్వమని లిఖితపూర్వంగా అడగడం జరిగినా ఈ రోజు వరకు నాకు అందలేదు. అందుచేత, సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఆ రిపోర్ట్‌ను ఎందుకు సప్రస్ చేస్తున్నారు? ఆ రిపోర్ట్‌ను ఎందుకు బయటపెట్టడం లేదు? ఆ రిపోర్ట్‌ను హౌస్‌లో పెట్టాలి. ఇది బర్నింగ్ టాపిక్. ప్రభుత్వ యంత్రాంగమే ఈ దాడులు చేసింది. You should feel proud of it. వారు గర్వపడడానికి బదులు సిగ్గుపడుతున్నారు. ఈ దాడులు చేసి నిజాలు బయటకు రాబట్టినందుకు గర్వ పడుతున్నారా? సిగ్గు పడుతున్నారా? నాకు అర్థం కావడం లేదు. ఏసీబీ రిపోర్ట్ వ్రాసినందుకు గర్వపడాలని నేను కోరుకుంటున్నాను. మా ఏసీబీ, రిపోర్ట్‌ను బ్రహ్మాండంగా తయారుచేసింది కాబట్టి చర్చకు సిద్ధంగా ఉన్నామని, రమ్మనిమని కోరడం మానేసి, ఏసీబీ రిపోర్ట్ గురించి మాట్లాడవద్దు, వేరే వాటి గురించి మాట్లాడుకుందామంటే అది సరైనది కాదు.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, మీరు వాడిన సిగ్గు అనే పదానికి బదులు ఆలోచిస్తున్నారనే పదం వాడితే బాగుండేది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మా ఏసీబీ వారు రైడ్ చేశారు. మేము రైడ్ చేయించాం. దీనిలో పలానా మంత్రి గారిపై కూడా ఆరోపణలు వచ్చాయి. అవసరమైతే ఆ మంత్రి గారి మీద చర్యలు తీసుకుంటామని వాళ్ళను చెప్పమనండి . వాళ్లేమి చెప్పకుండా మమ్ములను ఊరుకోమంటే ఎలా కుదురుతుంది? అంతా రాజకీయం, రాజకీయం అని అంటున్నారు. రాజకీయమే.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అంటున్నట్లు మేమేమి ఏ పార్టీ పేరు ఎత్తలేదు. గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్న సామెతగా.. వచ్చిన ఆరోపణల మీద

రాజకీయలబ్ధి పొందుతామను కుంటే వాళ్లను అలానే అనుకోమనండి. ఆరోపణల మీద లబ్ధి పొందాలనుకుంటున్నామని వారు చెప్పారు. ఇప్పుడు మాకు స్పష్టమైంది. రెండవది, రాజేంద్రప్రసాద్ గారు బలహీన వర్గాలు, బలహీన వర్గాలు అని అంటున్నారు. బలహీన వర్గాలకు చెందిన మంత్రిని రాజీనామా చేయమని తెలుగుదేశం సభ్యులే కోరుతున్నారు. తెలుగుదేశం పార్టీకి బలహీన వర్గాలంటే ఇష్టం లేదా? చెప్పమనండి.

(నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, బలహీన వర్గాల వారు ఎటువంటి నేరాలు చేసినా ఒప్పుకోవాలా? రాజ్యాంగం నేరాలు చేయడం నేర్పుతుందా?

మిస్టర్ ఛైర్మన్ : ఆయన ఎటువంటి నేరం చేయలేదని కదా మంత్రి గారు చెప్పేది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నిజంగా, బలహీన వర్గానికి చెందిన ఆయన మీద చేసిన ఆరోపణలు నా మీద చేస్తే ఎప్పుడో రాజీనామా ఇచ్చి ఉండేవాడిని. ఆయన గారు, నా మీద ఆరోపణలు వచ్చాయి కాబట్టి, బలహీన వర్గాల గౌరవాన్ని కాపాడుతున్నాని చెప్పి రాజీనామా చేసి ఉంటే బలహీనవర్గాలకు చెందిన మేము చాలా సంతోషపడేవాళ్లం.

(తెలుగుదేశం పార్టీ నాయకుడి మీద ఆరోపణలు వచ్చినప్పుడు కాని, పనికి ఆహారం పథకంలో జరిగిన అవకతవకలపై వాళ్లు ఎంతమంది రాజీనామా చేశారో చెప్పాలంటూ ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మ. 12.30

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, ఏసిబి దాడుల విషయానికి వస్తే ఈ నాడు రెయిడ్ చేస్తున్నది మా ప్రభుత్వం. మాకు ధైర్యం, దమ్ము, సత్తా ఉండబట్టే ఎక్కడైతే అవినీతి జరుగుతోందో, ఎక్కడైతే తప్పు జరుగుతోందో, ఆ తప్పును వెలికితీయాలనే ఉద్దేశంతో ఇవన్నీ చేయడం జరుగుతోంది. ఏసిబి అంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ తప్ప, ఢిల్లీలో ఉన్న సిబిఐ సంస్థ కాదు. ఆ విషయం ప్రతిపక్ష సభ్యులకు కూడా తెలుసు. ఆ ధైర్యం మాకు ఉండబట్టే ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. ఇక రెండవ విషయానికి వచ్చినప్పుడు, గౌరవ ప్రతిపక్ష సభ్యులు 'నిందితులు' అని ఇంకా ఏమేమో అంటూ మా మీద పూర్తిగా ఆపాదిస్తున్నారు. వాటిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఎందుకంటే, చట్టంలో నేరస్తుడు చెప్పిన ప్రతి విషయాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోము. దానిని సాక్ష్యంగా తీసుకోము. దానిపై

ఎన్‌క్వైరీ జరగాలి. నేరస్తుడు ఎప్పుడూ నేరం తప్పించుకోవడానికీ, అతను చేసిన నేరం కప్పిపుచ్చుకోవడానికి వంద చెబుతూ ఉంటాడు. ఎల్‌ఓపీ గారికి అన్నీ తెలుసు. హైకోర్టులో చంద్రబాబు నాయుడుగారిపై అఫిడవిట్ వేసి, వీటిపై విచారణ జరపమని అంటే ఎందుకు స్టే తెచ్చుకున్నారు?

(ప్రతిపక్ష సభ్యులవైపు నుండిఅంతరాయం)

ఏ దొంగతనం చేశారనీ, ఏ దోపిడీ చేశారని, ఏ అవినీతి చేశారని మీరు స్టే తెచ్చుకున్నారు?

శ్రీ దాడి వీరభద్రరావు ః మేము స్టే తెచ్చుకోలేదు.

శ్రీ బొత్స సత్యనారాయణః ఎందుకు తెచ్చుకోలేదు. చూపించమంటారా? నేనేమీ అబద్ధం చెప్పడం లేదు. ఇది వాస్తవం. హౌజ్‌లో మాట్లాడేది ఏదీ అబద్ధం కాదు. మీరు తెచ్చుకున్న స్టే తాలూకు పేపరును రేపు ఉదయం తీసుకువచ్చి చూపిస్తాము.

శ్రీ దాడి వీరభద్ర రావు ః దాని మీద కూడా చర్చ జరుపుదాం.

శ్రీ బొత్సా సత్యనారాయణః అధ్యక్షా, ప్రతిపక్షం వారు చేసే ఆరోపణలకు బెదిరిపోయి, అదిరిపోయి, పారిపోయే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదు. ప్రతి విషయాన్ని కూలంకషంగా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏఏ ప్రభుత్వాలు వచ్చాయో, ఏఏ ప్రభుత్వ హయాంలో మద్యంపై ఏఏ కార్యక్రమాలు చేపట్టారో చర్చించుకుందాము. మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. కానీ, నిందితులు చెప్పారు కాబట్టి మంత్రులు రాజీనామా చేయాలి అనేటటువంటి మాటలు సమంజసంగా లేదు. వీరభద్ర రావు గారూ! దయచేసి మీరు మాట్లాడేముందు మీ పార్టీ చేసిన విషయాలు కూడా మాట్లాడుకోవాలి. ఈ విషయమ్మై చర్చించడానికి మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. అధ్యక్షుల వారి సూచనల మేరకు ఎప్పుడు ఏ చర్చకైనా మేము సిద్ధమే. అంతేకానీ, గౌరవ మంత్రివర్యులమీద లేనిపోనివి ఆపాదించడం గానీ, వ్యక్తిగతంగా కించపరచడం గానీ భావ్యం కాదు.

(అంతరాయం)

(ప్రధాన ప్రతిపక్షనాయకుడిని ఉద్దేశించి మాట్లాడుతూ) మా రిపోర్టు కాబట్టి మాకు ధైర్యం ఉన్నది. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎప్పుడైనా ఇటువంటివి చేసే సత్తా మీ నాయకుడికి ఉన్నదా? మీరంతా నిజాయితీ పరులా? ఏం మాట్లాడతారండీ మీరు....

(అంతరాయం)

మాకు చిత్తశుద్ధి ఉన్నది. మాట్లాడడానికి మేము సిద్ధమని ఇంతకుముందు లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగారు కూడా చెప్పారు. అంతేగానీ, మంత్రులపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే మాత్రం చూస్తూ ఊరుకునేది లేదనే విషయాన్ని మరోసారి తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: No, No…..I said I will allow discussions…

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రులపై ఆరోపణలు చేసింది ప్రభుత్వమే సార్. మీకు చిత్తశుద్ధి ఉంటే ఏ.సి.బి. రిపోర్టుని రేపు సభలో ఉంచుతారా? అని అడుగుతున్నాను. అంతా కుమ్మక్కై ఉన్నారు....

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి (శ్రీశైలం) : దీనిమీద చర్చించడానికి వేరే రూపంలోవస్తే బాగుంటుందిసార్. ముఖ్యంగా ఎల్ఓపి గారు " ఇటువంటి ఆరోపణలు నా మీద వస్తే, నేను రాజీనామా చేసేవాడిని " అని అన్నారు. 1995-96 లో ప్రొహిబిషన్ ఉన్నప్పుడు నేను ఎమ్.ఎల్.ఏని. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు బూట్ లెగ్గర్స్ అని, అతిరథ మహారథులైన ఎమ్ఎల్ఏలు, ఎమ్.పిల పేర్లు చెప్పి వీరంతా ఇన్వాల్వ్ అయ్యారని చెప్పిన ఘనులు సార్ ఆయన. అయినా, వాళ్లనెవ్వరినీ తీసివెయ్యలేదు. పైగా, వాళ్లందరికీ టికెట్ ఇచ్చి (శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు స్వరం అనుకరిస్తూ) – "నేను టికెట్ ఇస్తూ ఉంటాను, మీరు ఓడగొట్టండి'' అని ప్రజలకు చెప్పారు.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి నవ్వులు)

వీళ్లా సార్, మాట్లాడేది? వీళ్లకు నైతిక విలువలు ఉన్నాయా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ నిరసన వ్యక్తం చేస్తూ వెల్ వద్దకు వచ్చారు.)

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet at 10.00 a.m. tomorrow the 15th day of February, 2012.

(Then the House adjourned at 12.35 p.m., to meet again on 15.02.2012 at 10.00 a.m.)

LCQ No. 1 (6218)

SRI GUNDUMALA THIPPE SWAMY,
SRI KANDULA LAKSHMI UDRGESH PRASAD,
SRI KANUKULA JANARDHAN REDDY, MLCs

Will the Minister for Civil Supplies, Food & Consumer Affairs, Legal Metrology & Legislative Affairs be pleased to state:

e) the number of ration cards issued in the State;

f) the district-wise statistical details of ration cards issued through Rachabanda-I, Rachabanda-II programme conducted recently;

g) the number of families benefited by the same; and

h) the measures to be taken to supply the ration commodities effectively to those card holders?

**ANSWER**

MINISTER FOR CIVIL SUPPLIES, FOOD & CONSUMER AFFAIRS, LEGAL METROLOGY & LEGISLATIVE AFFAIRS (SRI D. SRIDHAR BABU)

a) 1,96,41,131 + 29,61,454 (Coupons)

e) District-wise statistical details of ration cards/ coupons issued through Rachbanda-1 and Rachbanda-2 programme conducted recently

| Sl No | Name of the District | Rachabanda-1 | Rachabanda-1 | Total |
|---|---|---|---|---|
| 1 | Srikakulam | 23440 | 49693 | 73133 |
| 2 | Vizianagaram | 13638 | 65683 | 79321 |
| 3 | Visakhapatnam | 20752 | 160206 | 180958 |
| 4 | East Godavari | 41448 | 216009 | 257497 |
| 5 | West Godavari | 27993 | 116183 | 144176 |
| 6 | Krishna | 79677 | 107760 | 187437 |
| 7 | Guintur | 48910 | 164043 | 212953 |
| 8 | Prakasham | 27642 | 107922 | 135564 |
| 9 | Nellore | 24699 | 79238 | 103937 |
| 10 | Chittoor | 19753 | 63127 | 82880 |
| 11 | Kadapa | 12281 | 64819 | 77100 |
| 12 | Ananthapur | 12900 | 67307 | 80207 |
| 13 | Kurnool | 21813 | 178762 | 200575 |
| 14 | Mahaboobnagar | 12622 | 53245 | 65867 |
| 15 | Ranga reddy | 7847 | 240571 | 248418 |
| 15 | Hyderabad | 9383 | 85279 | 94662 |
| 17 | Medak | 17001 | 70425 | 87426 |
| 18 | Nizamabad | 12192 | 120143 | 132335 |
| 19 | Adilabad | 18164 | 29643 | 47807 |
| 20 | Karimnagar | 19796 | 90908 | 110704 |
| 21 | Warangal | 14678 | 123105 | 137783 |
| 22 | Khammam | 33451 | 90926 | 124377 |
| 23 | Nalgonda | 21844 | 74493 | 96337 |
| | **Total** | **541964** | **2419490** | **296454** |

f) 29,61,454

g) All measures were taken to include all the beneficiaries in to the Dynamic Key Register and the supply of Essential Commodities are being done as

per Dynamic Key Register through Public Distribution System at subsidized rates to all eligible Below Poverty Line card holders and temporary cards / coupon holders issued during Rachabanda-I and II programmes.

LCQ No. 2 (6175) SRI DADI VEERABHADRA RAO, MLC
SRI YELAMANCHILI VENKATA BABU RAJENDRA PRASAD &
SRI PATNAM NARENDER REDDY, MLCs

Will the Minister for Revenue be pleased to state:

c) Whether any proposals have been received from Districts for formation of New Revenue Divisions and establishment of new Tahasil Offices in the cities and municipalities;

d) If so, the details thereof?

**ANSWER**

MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION AND URBAN LAND CEILING (SRI N. RAGHUVEERA REDDY)

c) Yes Sir.

d) Proposals received for creation of (14) New Revenue Divisions and (51) New Urban Tahsil Offices are under examination.

LCQ No. 3 (5929) SRI KANDUKULA LAKSHMI DURGESH PRASAD
SRI KANUKULA JANARDHAN REDDY AND
SRI GUNDUMALA THIPPE SWAMY, MLCs

Will the Minister for Medical Education, Health and Family Welfare be pleased to state:

d) Whether it is a fact that large number of cases of mental disability and Goitre are reported among children in Girijan areas;

e) Whether it is also a fact that deficiency of iodine is the root cause of the said problem and

f) If so, the steps being taken in this regard?

**ANSWER**

MINISTER FOR MEDICAL EDUCATION (SRI KONDRU MURALI MOHAN)

d) No Sir.

e) No Sir.

f) Does not arise.

LCQ No. 5 (5952) SRI K.R. AMOS, MLC

Will the Minister for Health & Family Welfare, Hospital Services be pleased to state:

d) Whether it is a fact that the Central Council of Indian Medicine (CCIM) has not renewed permission of the Ayurveda Colleges in Hyderabad, Vijayawada and Warangal for not complying with the norms set by the CCIM and the State has stopped offering BAMS Courses;

e) Whether it is a fact that at these colleges are suffering due to lack of funds for teaching staff, establishing laboratories and inpatient beds; and

f) If so, the measures proposed to be taken in the matter?

**ANSWER**

MINISTER FOR MEDICAL EDUCATION (SRI KONDRU MURALI MOHAN)

d) Yes Sir.

e) No Sir.

f) The shortages pointed out, like filling up the vacant posts in all the cadres are being rectified and the required number of beds have since been provided in the Hospitals.

LCQ No. 6 (6067) SRI B. MOHAN REDDY, MLC

Will the Minister for Primary Education be pleased to state:

c) Whether it is a fact that orders were issued to the Common Examination Board not to collect Examination Fee for First to Eighth Classes in accordance with the Right to Education Act; and

d) If so, the budget provision made for conducting these examinations?

**ANSWER**

MINISTER FOR PRIMARY EDUCATION AND SARVA SIKSHA ABHIYAN
(SRI S. SAILAJANATH)

c) Yes Sir.

d) Orders were issued by the State Project Director, Rajiv Vidya Mission in Rc. No. 274/RVM/B2/2011, dt. 30.08.2011 to meet the expenditure from School Grant/ Teacher grant released under Sarva Shiksha Abhiyan

LCQ No. 7 (6160) SRI REDDIVARI REDDAPPA REDDY, MLC

Will the Minister for Agriculture be pleased to state:

f) Whether the Government is aware of the fact that groundnut farmers in Chittoor district suffered Crop losses in the last Kharif season as disease affected the crops;

g) If so, whether there is any proposal to supply disease resistant varieties of seeds to farmers during the ensuing Kharif season.

**ANSWER**

MINISTER FOR AGRICULTURE (SRI KANNA LAKSHMINARAYANA)

f) Yes Sir.

g) No Sir, at present there are no Viral disease resistant vrieties in groundnut crop. However, research is going on to evolve such varieties.

LCQ No. 8 (6000) SRI JALLI WILSON
SRI P.J. CHANDRASEKHAR RAO, MLCs

Will the Minister for Law and Courts be pleased to state:

d) The details of scheme implemented for the Welfare of Lawyers in the State;
e) The amount allocated in the Budget for the said purpose; and
f) Whether there are any proposals to enhance the allocation?

**ANSWER**

MINISTER FOR LAW & COURTS (SRI ERASU PRATHAP REDDY)

d) No Sir, the Law Department have not implemented any specific schemes directly for the welfare of Lawyers in the State. But, the Government of Andhra Pradesh as one time measure have sanctioned an amount of Rs.1,65,00,000/- to the Bar Council of the State of Andhra Pradesh recently vide G.O. Rt. No. 972, Law, dated 03.06.2011 for development of Infrastructure and Library. As such, the Bar Council of Andhra Pradesh has purchased and sent computers to 227 Bar Associations in the State and got installed the software relating to the Judgments of Supreme Court and High Court from 1954 onwards.

Government of Andhra Pradesh in Law Department issued orders to impart training to the young advocates belonging to Scheduled Castes, Scheduled Tribes and Backward Classes to facilitate improvement of their knowledge by attaching them to the Offices of the Public Prosecutors and Government Pleaders in the High Court of Andhra Pradesh as well as to the Law Officers in the Courts subordinate to the High Court on payment of a monthly stipend of Rs.3,000/- each which will be met from their budge concerned.

The Government in Social Welfare Department issued orders for providing better facilities to Law Graduates belonging to Scheduled Caste, scheduled Tribes and Backward Classes, according to which, BCs will be paid Rs.500/- per month, SCs and STs will be paid rs.1,000- per month as stipend for a period of three years and an amount of rs.6,000/- to SCs and STs andRs.3,000/- to BCs for purchase of books and furniture as one time grant in the first year.

e) No Sir, the Government in Law Department have not allocated budget for any schemes for the welfare of Lawyers in the State.

f) Does not arise.

LCQ No. 9 (5869) SRI MOHAMMAD JANI
SRI KANDULA LAKSHMI DURGESH PRASAD &
SRI KANUKULA JANARDHAN REDDY, MLCs

Will the Minister for Medical Education be pleased to state:

d) Whether there is any proposals to extent “Rajiv Aarogya Srei” scheme to cover other categories of people;

e) If so, the details of the modalities being formulated in this regard; and

f) The number of persons benefited by the said scheme along with the details of expenditure incurred so far?

**ANSWER**

MINISTER FOR MEDICAL EDUCATION (SRI KONDRU MURALI MOHAN)

d) Yes Sir. A proposal to cover orphans and destitutes in old age homes under Aarogyasri Scheme is under consideration of the Government.

e) Details of modalities are being worked out.

f) Around 5000 inmates of the Government running orphans and destitute homes are likely to be benefited. The Scheme is yet to be implemented and the details are being worked out.

LCQ No. 10 (6167)

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY
SRI BALASANI LAXMINARAYANA
SRI ANGARA RAMA MOHAN, MLCs

Will the Minister for Agriculture be pleased to state:

a) The difference between Crop Insurance Scheme and Revised National Agricultural Insurance Scheme introduced recently;

b) Whether RNAIS is implemented in the State for all the crops?

c) Whether the Government paid the Insurance Premium on behalf of all the farmers and crops?

**ANSWER**

MINISTER FOR AGRICULTURE (SRI KANNA LAKSHMINARAYANA)

a) National Crop Insurance Scheme is not covered for prevented sowings and post harvest losses;

Modified National Agriculture Insurance Scheme is covered for prevented sowings and post harvest losses also.

b) No Sir.

c) No sir.

MR. CHAIRMAN: Now item No. IV of the Agenda.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR

SRI T. BHANU PRASADA RAO: Chairman Sir, I beg to move, the motion on address by the Governor thus -

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Sixteenth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 13-2-2012".

MR. CHAIRMAN: Motion moved.

శ్రీ టి. భాను ప్రసాదరావు ః అధ్యక్షా, గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ గారు నిన్న ఈ రాష్ట్ర ఎగువ సభ, దిగువ సభలను ఉద్దేశించి సుదీర్ఘమైన, స్పష్టమైన ప్రసంగం చేశారు. వారికి ఈ సభ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ రాష్ట్ర ఆర్థిక పురోగతి ఏ విధంగా......

(అంతరాయం)

MR. CHAIRMAN: (Addressing the Members of Opposition Parties), the motion has been moved by Sri Bhan Prasada Rao garu…..Sarma Garu, please take your seat….

(సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు ' జై తెలంగాణా' అంటూ నినాదాలివ్వసాగారు.)

MR. CHAIRMAN: Please hear me…

శ్రీ నారదాసు లక్ష్మణరావు : మా వాయిదా తీర్మానాన్ని అనుమతించనందుకు నిరసనగా .....

(అంతరాయం)

MR. CHAIRMAN: Now there is another announcement

**ANNOUNCEMENT**

I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature upto 2.00 p.m. on 15th February, 2012.

శ్రీ దాడి వీరభద్రరావు : వాయిదా తీర్మానంపై చర్చించేందుకు అవకాశమివ్వండి సార్.